తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :217 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 20 బుధవారం నవంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-


Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur


## కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

**రెగ్యులరైజ్ జీవో 16 కొట్టివేత**

**క్రమబద్ధీకరణ రాజ్యాంగ విరుద్ధమని వెల్లడి**

**రెగ్యులరైజేషన్‌కు వ్యతిరేకంగా కోర్టుకు ఎక్కిన నిరుద్యోగులు**




**హైదరాబాద్,నవంబర్19తెలుగు వెలుగు:**

కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాకిచ్చింది. వారి రెగ్యులరైజేషన్ చెల్లదని తీర్పునిచ్చింది. రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు తెలంగాణ హైకోర్టు షాకిస్తూ...సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను తెలంగాణ హైకోర్టు మంగళవారం నాడు కొట్టివేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధం అని హైకోర్టు స్పష్టం చేసింది. జీవో 16 ద్వారా గత బిఆర్ఎస్ ప్రభుత్వం వేలాది మందిని రెగ్యులరైజ్ చేసింది. ముఖ్యంగా విద్య, వైద్య శాఖల్లోనే ఎక్కువ మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించింది.

వివరాలు 2లో

## నాపై అసత్య ప్రచారాలు చేస్తోంది

**అసత్య ప్రచారానికి బీజేపీ రూ.500 కోట్లు ఖర్చు చేసింది**

**ప్రజల్లో విద్వేషాన్ని**

**రగిల్చేందుకు యత్నిస్తోంది**

**సీఎం హేమంత్ సోరెన్ ఆరోపణలు**



**రాంచి,నవంబర్19తెలుగు వెలుగు:**

తనపై అసత్య ప్రచారం చేసేందుకు బీజేపీ భారీ మొత్తంలో డబ్బులు ఖర్చు పెడుతోందంటూ ఝార?ండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆరోపణలు చేశారు. ప్రజల్లో విద్వేషాన్ని రగిల్చేందుకు యత్నిస్తోందన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో బీజేపీ తనపై చేసిన ఆరోపణలపై

వివరాలు 2లో

## అక్రమాలు కూల్చడమే కాదు...


**చెరువుల రక్షణకూ కఠిన చర్యలు**

**హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి**

**సంగారెడ్డి,నవంబర్19తెలుగు వెలుగు:**

అక్రమకట్టడాలు కూల్చివేతలే కాదు.. కబ్జా చేసిన చెరువులను పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు.

వివరాలు 2లో





## కిమ్ జోంగ్ ఉన్‌తో రష్యన్ మంత్రి భేటీ

**కీలక అంశాలపై ఇరుదేశాల మధ్య ఒప్పందం**

**న్యూఢిల్లీ,నవంబర్19 తెలుగు వెలుగు:**

రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం నేపథ్యంలో మాస్కోకు మద్దతుగా నార్త్ కొరియా పెద్ద మొత్తంలో సైనిక సాయం అందిస్తుంది. ఈ క్రమంలో కీలక పరిణామం జరిగింది. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌తో రష్యా సహజ వనరులు మంత్రి అలెగ్జాండర్ క్లోజోవ్ సమావేశం అయ్యారు. ఈ మేరకు అక్కడి అధికారిక వార్తా సంస్థ తెలిపింది.

# అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను సహించం





● కిరాయ మూకలతో చెలరేగితే చండాడుతాం ● దుర్బుద్ధి పనులను మార్చుకోకుంటే జైలుకు తరలిస్తాం ● కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి ప్రజల్లోకి రావాలి ● తెలంగాణను అప్పులతో ముంచారు ● తాగుబోతుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనుడు ● మహిళల అండతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ● వారి అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం ● వరంగల్‌ను ప్రముఖ నగరంగా తీర్చిదిద్దుతాం ● ఇక్కడ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం ● వరంగల్ వేదికగా విజయోత్సవ సభలో సిఎం రేవంత్

**వరంగల్,నవంబర్19తెలుగు వెలుగు:**

తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేలా బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తే జైల్లో పెడతాం అని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కుట్రలు కుతంత్రాలతో అభివృద్ధిని అడ్డుకోలేరని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను దోచుకున్న సొమ్ముతో కిరాయిమనుషులతో అడ్డుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీపై, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేయలేని పనులు తాము చేస్తుంటే పనులు చేస్తుంటే కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆర్ అనే మొక్కను తెలంగాణ గడ్డపై మళ్ళీ మొలవ నివ్వనని శపథం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ తెచ్చిన బెల్ట్ షాపులు ఊరురా ఉన్నాయని విమర్శించారు.

వివరాలు 2లో

## మహిళలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు

**సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశం**

**లక్ష్యాధికారులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం**

**వరంగల్ వేదికగా మహిళలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరాలు**

**వరంగల్,నవంబర్19తెలుగు వెలుగు:**



అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. హనుమకొండలో ప్రజా పాలన విజయోత్సవ సభలో భట్టి మాట్లాడారు. వచ్చే పదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల మేర వడ్డీ లేని రుణాలిస్తాం. వారిని లక్షాధికారులను చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చే కార్యక్రమాలను చేపడుతున్నాం.

వివరాలు 12లో

## ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారు

**అన్నిరంగాల్లో విఫలం అయ్యిందని ప్రజలు అంటున్నారు**

**హామీల చర్చపై రేవంత్ సవాలును స్వీకరిస్తున్నా**

**నీతో మోడీ ఎందుకు..మేము వస్తాం...ఎక్కడో చెప్పండి**

**లగచర్ల ఘటనతో రాష్ట్ర రైతుల్లో తీవ్ర ఆందోళన**

**ఏ క్షణాన మా భూములు పోతాయో అని భయం**

**మీడియా సమావేశంలో బిజెపి ఎంపి ఈటెల రాజేందర్**



**హైదరాబాద్,నవంబర్19తెలుగు వెలుగు:**

కాంగ్రెస్ సంబరాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని మల్కాజ్‌గిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు. ఏం ఘనత సాధించారని సంబరాలు చేసుకుంటున్నారని సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని మెజార్టీ ప్రజలు చెబుతున్నారంటూ విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అబద్దాల పునాదుల మీద రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. హామీల చర్చపై రేవంత్ సవాలును స్వీకరిస్తున్నా. నీ హామీల అమలుపై చర్చకు మోడీ ఎందుకు? ఇక్కడ మేము ఉన్నాం. ఎక్కడ చర్చకు రావాలో రేవంత్ చెప్పాలి. మేము సిద్దంగా ఉన్నాం. నీ ఆరు గ్యారంటీలే కాదు 420 హామీలపై చర్చిద్దామని ఈటల రాజేందర్ అన్నారు. గత ప్రభుత్వం ముచ్చర్లలో ఫార్మాసిటీకోసం 19వేల ఎకరాలు భూ సేకరణ చేసేందుకు ప్రయత్నించింది.

వివరాలు 12లో

## చైనా విదేశాంగ మంత్రితో జైశంకర్ భేటీ..

**సరిహద్దు ప్రాంతాల్లో బలగాల ఉప సంహరణపై చర్చ**

**ఇరు దేశాలు మధ్య చర్చల్లో పురోగతి**

**స్వాగతించదగ్గ విషయమన్న కేంద్రమంత్రి జైశంకర్**



**న్యూఢిల్లీ,నవంబర్19తెలుగు వెలుగు:**

బ్రెజిల్‌లోని రియో డి జనిరోలో కొనసాగుతున్న జీ20 శిఖరాగ్ర సదస్సులో భాగంగా కేంద్రమంత్రి జైశంకర్ చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా భారత్- చైనా సరిహద్దు ప్రాంతాల్లో వాస్తవాధీన రేఖ వెంబడి

వివరాలు 12లో



## కాంగ్రెస్‌వి విజయోత్సవాలు కాదు.. అపజయోత్సవాలు

**వరంగల్ వేదికగా సీఎం అందరికీ క్షమాపణలు చెప్పాలి**

**మాజీ మంత్రి హరీశ్‌రావు**

**హైదరాబాద్,నవంబర్ 19 తెలుగు వెలుగు:**

కాంగ్రెస్ ప్రభుత్వంవి విజయోత్సవాలు కాదు.. అపజయోత్సవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శలు చేశారు.

వివరాలు 2లో

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

## సంపాదకీయం

# హద్దులు దాటుతున్న రాజకీయాలు !

రాజకీయమంటే అర్థం మారిపోయింది. అధికారం కోసం నానాగడ్డి తినేందుకు నేతలు వెనకాడడంలేదు. కేవలం విమర్శలే లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్నారు. పరస్పర విమర్శల్లో పడి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అటు అధికార పార్టీ..ఇటు విపక్ష పార్టీలు పక్కన పెడుతున్నాయి.ఎంత తీవ్రంగా తిట్టి పోసుకుంటే అంత గట్టిగా రాజకీయాలు చేస్తున్నామని భావిస్తున్నారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు భ్రష్టు పట్టిపోతున్నాయి. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినా అవి హద్దులు దాటడమే వికృత పరిణామానికి పరాకాష్టగా చూడాలి. భాషను ఎలా వాడుకోవాలో తెలియడం లేదు. ఎత్తులు పై ఎత్తులు వేయడం అవసరమే కానీ అలవికాని భాషలో విమర్శలతో దాడులు చేయడం అవసరమా అన్నది ఆలోచన చేయాలి. ఎదుటి వారి ఆస్తులపైనా, కుటంబంపైనా దాడులు చేసే స్థితికి నేతలు రావడం సరికాదు. ఎదుటివారు ఎంతగా రెచ్చగొట్టేలా చేసినా..అంతకు పదింతలుగా అలాంటి పంథానే ఎన్నుకోవాలి. కానీ దాడులతో కట్టడి చేయాలనుకుంటే సరికాదు. నేతలు హుందాతనం కోల్పోతున్నారు. విమర్శలు, ప్రతి విమర్శలు సహజమే అయినా అవి కూడా హద్దులు దాటుతున్నాయి. వాడరాని భాష వాడుతున్నారు. రాయరాని భాషలో మాట్లాడుతున్నారు. రాజకీయాల్లో గతంలో దాడులు, ప్రతిదాడులు ఎప్పుడూ ఉండేవి కావు. అడపాదడపా క్షేత్రస్థాయిలో స్వల్ప ఘటనలు మాత్రమే చోటు చేసుకునేవి. కానీ ఇప్పుడా పరిస్థితి కానరావడం లేదు. అధికార పార్టీ, విపక్ష పార్టీ అన్న తేడా లేకుండా దాడులకు, ప్రతిదాడులకు తెగబడు తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. విమర్శలకూ ఓ హద్దు ఉండాలన్న ఇంగితాన్ని మరచి నేతలు ప్రవర్తిస్తున్నారు. తాజాగా మూసీ సుందరీకరణ, లగచర్ల, ఎపిలో రాజధాని, పోలవరం, విశాఖలో జగన్ అక్రమంగా నిర్మాణాలు వంటి విషయాల్లో నడిచిన డైలాగ్ వార్ కాస్తా దాడులకు దారితీస్తోంది. ఇది ముమ్మాటికీ అవాంఛనీయం. ఇలాంటి ఘటనలు జరగరాదు. అలాంటి పరిస్థితులకు రాజకీయ నాయకులు కారణం కారాదు. తెలంగాణలో ఏక్‌నాథ్ షిండే మాడల్ రాజకీయాలు చేస్తున్నారని బీజేపీపై విమర్శలు వస్తున్నాయి. బిఆర్ఎస్ రేవంత్ లక్ష్యంగా ఆయన పదవి ఊడిపోతుందని అంటున్నారు. లగచర్ల విషయంలో సామాన్యులకు నష్టం జరిగితే అడ్డుకోవాల్సిందే. విమర్శలను ప్రజలు ఆలోచించే విధంగా చేయాలి. నిజాలు ఉంటేనే మాట్లాడాలి.ఎలాంటి సంస్కార హీనత సరికాదు. ఎపిలోనూ ఇటీవల వైసిపి నేతల తీరు దారుణంగా ఉంది. ఐదేళ్లపాటు దాడులకు తెబడ్డారు. అక్రమంగా కేసులు బనాయించారు. నాయకులు యాత్రలు చేస్తుంటే అడ్డుకున్నారు. ఎక్కడ కాలు బయటపెట్టినా పోలీసులు నో చెప్పారు. సభలూసమావేశాలు నిర్వహించుకోకుండా చేసారు. కేసులు పెట్టి వేధించారు. విపక్షాలను అడ్డుకోవడం కోసం అనేక దుర్మార్గాల కు పాల్పడ్డారు. ఇప్పుడు ఎపిలో శాంతిభద్రతలు లేవంటూ గగ్గోలు పెడుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసంబ్లీకి వస్తామని అంటున్నారు. ఇంతకన్నా దారుణం ఉండదు. ఐదేళ్ల పాటు సిఎంగా చేసిన జగన్ నిబంధనలు తెలయకుండా,తన వైఫల్యాలను గుర్తించకుండా వ్యవహరిస్తున్నారు. గతంలో మల్లన్న సాగర్ విషయంలో నిరంకుశంగా వ్యవహరించి, రైతులపై కేసులు పెట్టిన బిఆర్ఎస్ ఇప్పుడు లగచర్ల విషయంలో నానాగడ్డీ కరుస్తోంది. ఫార్మాసిటీ పేరుతో బలవంతంగా భూములు లాక్కున్న కెటిఆర్ ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారు. అయితే ఎప్పుడైనా, ఎక్కడైనా భూసేకరణ మాత్రం బలవంతంగా సాగరాదు. సామాన్య ప్రజలకు నష్టం జరిగకుండా అడ్డుకోవాల్సిందే. సమస్యలను పెద్దవి చేసిచూపుతూ ..మొత్తంగా రాజకీయాల్లో హింసను జొప్పిస్తున్నారు. ఎవరిది పైచేయి అనేకన్నా అనేక సందర్భాల్లో అధికార పార్టీకి పోలీసులు వత్తాసుగా మారారు. దాడులకు తెగబడుతున్నా చూసీచూడనట్లుగా మిన్నికుంటున్నారు. మొత్తంగా ఉభయ

తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు శృతి తప్పుతున్నాయి. హద్దులు మీరుతున్నాయి. దాడులకు నేతలు తెగబడుతున్నారు. ఇది ఫ్యాక్షన్ తరహా రాజకీయం తప్ప మరోటి కాదు. వాంఛనీయం అస్సలు కాదు. ఇలాంటి వాటికి స్వస్తి చెప్పాలి. లేకుంటే ప్రజలు అయినా ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇక లగచర్ల విషయంలో ప్రభుత్వం పునరా లోచన చేయాలి. బలవంతపు భూసేకరణమాత్రంసరికాదు. తెలంగాణలో అనాగరిక రాజ్యం నడుస్తున్నదని, నియంతృత్వ పాలన కొనసాగుతున్నదని, ఏహోదా లేని సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి డిఫాక్టో సీఎంగా వ్యవహరిస్తున్నట్లు బిఆర్ఎస్ ఆరోపిస్తున్నది. తెలంగాణలో అరాచక పాలనపై ప్రధాని మోదీ సహా రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు మొత్తంగా బీజేపీ ఎందుకు స్పందించటం లేదని కేటీఆర్ నిలదీస్తున్నారు. గతంలో బిఆర్ఎస్ సర్కార్ ఉన్నప్పుడు కూడా ఇలాంటి డిమాండ్‌లే వచ్చాయి. మరి ఆనాటి పాలనపైనా విచారణకు ఆదేశిస్తే మంచిదే. అమాయక పేదల పక్షాన బీజేపీ,బిఆర్ఎస్ నేతలు ఎందుకు సవతి తల్లి ప్రేమను ఒలకబోస్తున్నాన్నే ముఖ్యం. గిరిజనులపై పోలీసులే లైంగిక వేధింపులకు పాల్పడ్డారని బిఆర్ఎస్ చేస్తున్న విమర్శల్లో నిజాలను వెలికి తీయాలి. ఇప్పటికైనా కేంద్రానికి మనసుంటే ఈ ఘటనపై వెంటనే విచారణ చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి సరార్ చేసిన అఘాయిత్యాలపై బాధితులు మానవ హకుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్, మహిళా కమిషన్‌ను కలిసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిషన్ల ద్వారా న్యాయం జరుగుతుందని బాధితులకు, తమకు విశ్వాసం ఉన్నదని కేటీఆర్ చెప్పారు. దాష్టీకానికి పాల్పడిన పోలీసులకు నోటీసులు ఇస్తారనే నమ్మకం తమకు ఉందన్నారు. 'లగచర్ల ఘటనను దేశ ప్రజాస్వామ్యం దృష్టికి తెస్తం.. రాజ్యసభలో మా ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులతో వివరించి తెలంగాణలో రేవంత్ బండారాన్ని ఎండగడుతం అని స్పష్టంచేశారు. అయితే సమస్యలను దృష్టికి తెచ్చే క్రమంలో ఎలాంటి అలజడులు, పరస్పర నిందా రోపణలు సరికాదు. రాజకీయాల్లో మంచి వాతావరణం కోసం అందరూ కృషి చేయాలి.

## అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను

# సహించం

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో తాగుబోతుల సంఘానికి ఏకైక అధ్యక్షుడు కేసీఆర్ అని.. ఆయన ఫుల్ బాటిల్‌కు బ్రాండ్ అంబాసిడరని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల పాటు కేసీఆర్ జనాన్ని మత్తులో ముంచెత్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా ప్రభుత్వం- ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలన విజయోత్సవ తొలిసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చి.. పదేళ్లలో రుణమాఫీ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా? అధికారం ఇస్తే దోచుకోవడం.. ఓడిస్తే ఫామ్‌హౌస్‌లో కూర్చోవడమేనా మీ పని అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావడం లేదని నిలదీశారు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. మూడుసార్లు అధికారం దక్కకపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారని గుర్తు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించడం లేదని నిలదీశారు.రాష్ట్ర ఆదాయం నెలకు రూ.18500 కోట్లలో రూ.6500 కోట్లు జీతాలు రూపంలో.. మరో రూ.6000 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ రూపంలో పోతున్నాయని తెలిపారు. దీనిపై అసెంబ్లీలో చర్చ పెడదాం రావాలని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌కు సవాల్ విసిరారు. నువ్వు అసెంబ్లీకి రావు.. ఇద్దరు చిల్లరగాళ్ళను వదిలావని కేటీఆర్, హరీష్ రావుపై ఘాటు విమర్శలు చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరైనా కుట్రలు కుతంత్రాలు చేస్తే జైల్లో పెట్టీ ఊచలు లెక్క పెట్టిస్తామని హెచ్చరించారు. 11 నెలల్లోనే ప్రజలు ఏం కోల్పోయారో వాళ్లకు తెలిసొంచ్చిదన్న కేసీఆర్ వ్యాఖ్యలకు సైతం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ మీరు ఫామ్ హౌజ్‌లోనే ఉండండి.. ప్రజలు ఏం కోల్పోలే.. మీ ఇంట్లో నలుగురి పదవులు మాత్రం పోయాయని రివర్స్ కౌంటర్ ఇచ్చారు. దీంతో 50వేలమందికి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారం దిగిపోతే కేసీఆర్, కుటుంబ సభ్యుల ఉద్యోగాల ఊడాయి తప్ప.. రాష్ట్రానికి ఏం కాలేదు. కేసీఆర్.. హాయిగా మీరు ఫామ్ హౌస్‌లో పడుకోండి. అవసరమైతే అక్కడే వైన్ షాప్ ఏర్పాటు చేయిస్తా. మీ ఉద్యోగాలు పోయాయి కాబట్టి రైతులకు రుణమాఫీ జరుగుతోంది. ఇంకా కొంతమందికి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగలేదు. కచ్చితంగా చేసి తీరుతాం. అభివృద్ధిపై చర్చకు బిర్లా-రంగాలు సిద్ధమా..? రైతు రుణమాఫీ చేస్తే అభినందించాల్సిందిపోయి విమర్శిస్తున్నారు. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అనలేదా?. ఆయన ఏం చెప్పాలనుకుంటున్నారో అసెంబ్లీకి వచ్చి చెప్పాలి. నువ్వు ఎప్పుడంటే అప్పుడు అసెంబ్లీ పెట్టిస్తా. కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి మాట్లాడాలి. ఆయన రాకుండా ఇద్దరు చిల్లరగాళ్లను పంపుతున్నారని మండిపడ్డారు. వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలోకి తీసుకొచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జ్ మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులను సాధించుకున్నారని చెప్పారు. విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయన్నారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు ఒకేఒక ఎయిర్‌పోర్టు ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకున్నారని.. తమను దీవించి పదవులిచ్చిన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. గత ప్రభుత్వంలో కొన్నేళ్లపాటు మహిళా మంత్రి కూడా లేరని గుర్తు చేశారు. కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లపాటు మనసొప్పలేదని, ఎంతో పట్టుదలతో కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేశామన్నారు. వరంగల్ గడ్డ నుంచి రైతులందరికీ మరోసారి మాట ఇస్తున్నా. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రూ.2లక్షలలోపు రుణమాఫీ వర్తించలేదు. ఇచ్చిన మాట ప్రకారం రుణాలన్నీ మాఫీ చేస్తాం అని సీఎం ప్రకటించారు. తెలంగాణ గడ్డపై సూర్య, చంద్రులు ఉన్నంత వరకూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు, ఆడబిడ్డలకు సంక్షేమ పథకాలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తాను టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా ఎన్నిక అయ్యానని రేవంత్ రెడ్డి చెప్పారు. మీరు భుజాల మీద మోయబట్టే మేమంతా ఇవాళ వివిధ హోదాల్లో ఉన్నామని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకే ఆడబిడ్డల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీపై ఉంది. 2014 నుంచి 2019 వరకూ బీఆర్ఎస్ మంత్రివర్గంలో ఒక్క మహిళా మంత్రిగా లేరని ఆయన చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ మహిళలు ఇచ్చిన తీర్పుతో మొదటి మంత్రివర్గంలోనే కొండా సురేఖ, సీతక్కకు మంత్రులుగా అవకాశం కల్పించామని సీఎం చెప్పుకొచ్చారు. ఈ ఓరుగల్లు ఆడబిడ్డలకే మంత్రివర్గంలో ప్రముఖస్థానం ఇచ్చి నేటి సభా నిర్వహణ కార్యక్రమాన్ని సైతం వారి చేతుల్లోనే పెట్టామని రేవంత్ తెలిపారు. ఇదే కాకుండా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపించామని ఆయన చెప్పారు. ఆమె తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పుతోందని అన్నారు. పాలకుర్తిలో ఓ రాక్షసుడు రాజ్యమేలుతుంటే యశస్విని రెడ్డి అనే సోదరి ఆ రాక్షసుడిని ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ కూడా ఆడబిడ్డనే అని ఆయన తెలిపారు. అనేక మంది మహిళా అధికారులు పలు జిల్లాలకు కలెక్టర్లుగా ఉన్నారని వెల్లడించారు. వరంగల్ కార్పొరేషన్ మేయర్‌గా కూడా ఓ మహిళలే ఉందని సీఎం చెప్పుకొచ్చారు. వారి రుణం ఇంకా తీర్చుకోవాల్సిన అవసరం ఉందని ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణను అవమానించిన, వ్యతిరేకించిన ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలను కిషన్ రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. గుజరాత్‌లో సబర్మతి సుందరీకరణను సమర్థించి.. మూసీ సుందరీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క,కోమటిరెడ్డి,శ్రీధర్ బాబు, పొంగులేటి,జూపల్లి, పొన్నంప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, ఎంపి కడియం కావ్య, కడియం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలు కూల్చడమే కాదు...

మొదటిపేజీ తరువాయి

అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. వెంకరమణ కాలనీ, శంభునికుంట, అమీన్‌పూర్ పెద్ద చెరువు, హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ, పద్మారావు నగర్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటించిన రంగనాథ్.. స్థానికులతో మాట్లాడారు. అక్కడ భూములు ఆక్రమించి వేసిన లేఅవుట్లు, ఇతర సమస్యలపై పలువురు స్థానికుల రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. అమీన్‌పూర్ పెద్ద చెరువుకు సంబంధించి అనేక ఫిర్యాదులు అందాయి. పెద్ద చెరువు అలుగులు, తూములు మూసేయడంతో ఎఫ్‌డీఎల్ పెరిగిందని బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేకమైన టెక్నికల్ బృందంతో సర్వే చేయిస్తాం. సర్వే నివేదిక ఆధారంగా ప్రభుత్వంతో చర్చించి మూడు నెలల్లో ఫలితాలతో మళ్లీ వస్తాం. పద్మావతి లేఅవుట్‌కు సంబంధించి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆక్రమణలకు పాల్పడ్డారని కొందరు మా దృష్టికి తీసుకొచ్చారు. పార్కులు, రోడ్లు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు వచ్చాయి. విచారణ చేసి నిజం అని తేలితే హైడ్రా చర్యలు తీసుకుంటుంది. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మరిన్ని ప్రాంతాల్లో ఇదే తరహాలో రోడ్లు, పార్కులు, చెరువులు కబ్జాకు గురైనట్లు అన్ని ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటన్నింటిపైనా పూర్తిస్థాయి విచారణ చేస్తాం. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉండడంతో కబ్జాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. చెరువుల పునరుద్ధరణ అనేది ప్రధాన అజెండాగా పెట్టుకున్నాం. ఆక్రమణకు గురైన రోడ్లను కూడా పునరుద్ధరిస్తాం. ఆక్రమించిన వారు ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అధికారులు తప్పు చేసినట్లు విచారణలో తేలితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం అని కమిషనర్ వెల్లడించారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు

# హైకోర్టు షాక్

మొదటిపేజీ తరువాయి

తాజాగా హైకోర్టు సంచలన తీర్పుతో రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగుల భవితవ్యం మళ్లీ ఆందోళనలో పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యూలరైజ్ చేసిన ఉద్యోగులను తిరిగి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా కొనసాగించాల్సి ఉంటుందని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని పిటిషనర్లు తెలిపారు. అయితే దీనిపై హైకోర్టు నుంచి తమకు ఆర్డర్ కాపీ వస్తే స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16ను కెసిఆర్ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్లను గతంలో ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారని.. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరుద్యోగులు హైకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు ఇది విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. విచారణ చేపట్టిన హైకోర్టు జీవోను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు(ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు. ఎన్నో ఏళ్లుగా సగం జీతానికే సేవలు అందిస్తున్నట్లుగుర్తించిన గత ప్రభుత్వం వారి సేవలను గుర్తించి జివో 16 ద్వారా రెగ్యులరైజ్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవల్ని గుర్తించి, వారి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16 తీసుకొచ్చింది. దీని ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులను కేసీఆర్ ప్రభుత్వం పర్మినెంట్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపింది. అయితే నియామక పరీక్షలు నిర్వహించి ఖాళీలను భర్తీ చేయాలి కానీ, నేరుగా వారిని రెగ్యూలరైజ్ చేయడం రాజ్యాంగ విరుద్ధం అంటూ దాఖలైన పిటిషన్లను ధర్మాసనం మంగళవారం విచారించింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని పర్మినెంట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను హైకోర్టు కొట్టివేసింది. దాంతో రెగ్యూలరైజ్ అయిన ఉద్యోగులు మళ్లీ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మారను న్నారు. ఏళ్ల తరబడి పడుతున్న వారి కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయని చెబుతున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్ ద్వారా నిరుద్యోగులుగా ఉన్న తమకు ఉద్యోగాలు దక్కకుండా పోయాయని నిరుద్యోగులు ఆరోపిస్తూ పిటిషన్ వేశారు. దీంతో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో అని కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు.

## నాపై అసత్య

# ప్రచారాలు చేస్తోంది

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి ఎక్స్ (ట్విటర్) వేదికగా రియాక్ట్ అయ్యారు. ప్రజల్లో నాపై విద్వేషాన్ని వ్యాప్తి చేసేందుకు కాషాయ పార్టీ ట్రై ఏకంగా రూ. 500 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. అలాగే, రాష్ట్రంలోని సంకీర్ణ సర్కార్ గురించి అసత్య ప్రచారం చేసేందుకు 9 వేలకు పైగా వాట్సప్ గ్రూప్‌లను సృష్టించిందన్నారు. కానీ, నేను ఝార?ండ్ బిడ్డని.. ఈ గడ్డపై ఇలాంటి సంస్కృతికి తావు లేదని పిలుపునిచ్చారు. అలాంటి పనులు ఎప్పటికీ చేయలేనని సీఎం హేమంత్ సోరెన్ చెప్పుకొచ్చారు. ఇక, బిహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి కొందరిని ప్రచారానికి కాషాయం పార్టీ తీసుకొచ్చిందని ఝార?ండ్ సీఎం ఆరోపించారు. వారితో నాకు వ్యతిరేకంగా మాట్లాడించి.. ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు ప్లాన్ చేస్తుందన్నారు. ఇందు కోసం ఒక్క నియోజకవర్గంలోనే రూ.కోటికి పైగా ఖర్చు పెట్టింది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు ఎన్నికల ప్రచారం చేయకుండా అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.. ఎన్నికల బాండ్లు, నకిలీ ఔషధాలు, నకిలీ వాక్సిన్లతో మేము ప్రజల జీవితాలతో ఆడుకోలేదని భారతీయ జనతా పార్టీపై ముఖ్యమంత్రి సోరెన్ మండిపడ్డారు.

## కిమ్ జోంగ్ ఉన్‌తో

# రష్యన్ మంత్రి భేటీ

మొదటిపేజీ తరువాయి

వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, శాస్త్ర సాంకేతిక సహకారంతో సహా అనేక అంశాలపై వీరు చర్చించుకున్నట్లు పేర్కొనింది. ఇది స్నేహపూర్వకమైన భేటీగా ఆ సంస్థ ప్రకటించింది. మరోవైపు రష్యన్ మిలటరీ అకాడమీ ప్రతినిధులు సైతం ప్యాంగ్‌యాంగ్‌లో పర్యటించినట్లు సమాచారం.కాగా, ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో రష్యా- నార్త్ కొరియా సంబంధాలు బలపడుతున్నాయి. కీవ్‌తో యుద్ధానికి సపోర్టుగా ఇప్పటికే 11వేల మంది ఉత్తర కొరియా సైనికులు రష్యాలో శిక్షణ పొందుతున్నారని ఉక్రెయిన్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రష్యా- ఉత్తర కొరియా దేశాల మధ్య రక్షణ ఒప్పందాన్ని సైతం కుదుర్చుకున్నాయి. శత్రుదేశం నుంచి దాడి జరిగితే ఈ రెండు ఒకదానికొకటి సహకరించుకునేలా ఒప్పందాలు చేసుకున్నట్లు అక్కడి మీడియా చెప్పుకొచ్చింది. ఉక్రెయిన్ యుద్ధం, కొరియా ద్వీపకల్పంలో అమెరికా మిత్రపక్షాల మధ్య పెరుగుతున్న సైనిక భాగస్వామ్యంతో కిమ్ జోంగ్ ఉన్, వ్లాదిమీర్ పుతిన్ల మధ్య స్నేహం మరింత స్ట్రాంగ్ అవుతుండటం పాశ్చాత్య దేశాలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది.

## కాంగ్రెస్‌వి విజయోత్సవాలు కాదు..

# అపజయోత్సవాలు

మొదటిపేజీ తరువాయి

అన్ని వర్గాలను సక్సెస్ ఫుల్‌గా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ వేదికగా అన్ని వర్గాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వరంగల్ డిక్లరేషన్, మహిళలకు ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని కోరారు. పది నెలల్లో రాష్ట్రాన్ని పదేళ్ల వెనక్కి తీసుకువెళ్లారని ఆరోపించారు. మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. "ఎవరనుకున్నారు ఇట్లవున్నానని.. ఎవరునుకున్నారు ఇట్లవున్నానని' ప్రజాకవి కాళోజీ నినదించినట్లు కాంగ్రెస్ చేతిలో ప్రజలు దగా పడ్డారు. రైతులు దారుణంగా మోసపోయారు. ఆ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు, అపజయాలను కప్పిపుచ్చుకునేందుకు వరంగల్ వేదికగా విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు. ఏం సాధించారని సంబురాలు జరుపుకుంటున్నారు రేవంత్ రెడ్డి. ఇదే వరంగల్ వేదికగా ఇచ్చిన రైతు డిక్లరేషన్‌కు ఏడాది అయినా అతీగతీ లేదు. డిక్లరేషన్‌లో చెప్పిన మొట్ట మొదటి హామీ రూ. 2లక్షల రుణమాఫీ ఇంకా పూర్తి చేయలేదు. రైతులు, కౌలు రైతులకు ఇస్తామన్న రూ.15వేల భరోసా దిక్కులేదు. ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి ఇస్తాన్న రూ.12వేలు ఇవ్వనేలేదు. పది రకాల పంటలకు ఇస్తామన్న బోనస్ బోగస్ చేశారు. ఆనాడు మీరు ఇచ్చిన 9 హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదు. ఇందుకేనా మీ వరంగల్ విజయోత్సవ సభ రేవంత్ రెడ్డి. మీ పది నెలల పాలనలో రాష్ట్రాభివృద్ధి పదేళ్ల వెనక్కి వెళ్లింది" అని హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కొడంగల్ నియోజకవర్గం మీద ఉన్న ప్రేమ

# ఇతర నియోజకవర్గాలపై ఎందుకు లేదు..?

### రేవంత్ రెడ్డి అన్ని నియోజకవర్గాలను సమాన దృష్టితో చూడడం లేదు...

**రేవంత్ రెడ్డి కేవలం కొడంగల్ కే ముఖ్యమంత్రా.. లేక రాష్ట్రానికా..!?**

**రేవంత్ రెడ్డి లా ముఖ్యమంత్రి వ్యవహరించడం లేదు..**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 19)**

కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం...

రేవంత్ రెడ్డి కి ముఖ్యమంత్రి లక్షణాలు ఏమాత్రం లేవని , సీఎం స్థాయిలో ఉండి హుందాగా వ్యవహరించి మాట్లాడాల్సిన వ్యక్తి సోయి లేకుండా పనికిమాలిన రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారని, వరంగల్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రికి కిషన్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. రాష్ట్రానికి సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి అధికార పగ్గాలు చేపట్టిన 11 నెలల కాలంలో ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం చేసిన విషయాన్ని చెప్పకుండా పనికిమాలిన రాజకీయాలే పరమావధిగా భావిస్తూ అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన నాటినుండి కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి మీద చూపుతున్న ప్రేమ ఇతర నియోజకవర్గాలపై ఎందుకు చూపడం లేదని ఆయన ప్రశ్నించారు. కరీంనగర్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలను కొడంగల్ నియోజకవర్గంలా ఎందుకు భావించడం లేదని , ఆయన కేవలం కొడంగల్ కి ముఖ్యమంత్రా ..?లేకపోతే రాష్ట్రానీ కా..? అని ఆయన ఘాటుగా విమర్శించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డి ఇతర నియోజకవర్గాల అభివృద్ధి కోసం ఆలోచించడం లేదని , కొడంగల్ నియోజకవర్గంలా అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో చూడడం లేదని , ఆయన ముఖ్యమంత్రిలా వ్యవహరించడం లేదని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి వ్యవహారి శైలి ప్రతి ఒక్కరికి అర్థమైందని, ఆయన ముఖ్యమంత్రి లా వ్యవహరించడం లేదని, అందుకే స్థాయి మరిచి దిగజారి మాట్లాడుతున్నారన్నారు. ముఖ్యంగా వరంగల్ సభ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలు గర్హనీయమన్నారు. ప్రాంతం వాడు మోసం చేస్తే పాతిపెట్టాలని కాళోజీ చెప్పినట్టు చేయాల్సి వస్తే.,అందరికంటే ముందు రేవంత్ రెడ్డినే చేయాలనీ, అతి పెద్ద తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డే అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో రేవంత్ పొక్కలో దాక్కున్నడో అందరికీ తెలుసని, ఏనాడైనా జై తెలంగాణ అని నినదించడా.? ఆయన చేసిన ఉద్యమాలేంటి...? అని ప్రశ్నించారు. తెలంగాణ సాధన కోసం పోరు యాత్ర చేసి, పార్లమెంటులో బిల్లు పాస్ కావాలని నిరాహార దీక్ష చేసి, నాడు జేఏసీలో భాగంగా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న కిషన్ రెడ్డి గురించా రేవంత్ రెడ్డి మాట్లాడేది ..? తెలంగాణ కోసం కిషన్ రెడ్డి ఉద్యమాలు చేస్తే నువ్వు సమైక్యాంధ్ర కోసం రేవంత్ రెడ్డి సహకరించిన విషయం అందరికీ తెలుసన్నారు. పూటకో పార్టీ మారిన చరిత్ర రేవంత్ రెడ్డి దని, ఏ ఎండకు ఆ గొడుగు పట్టే రకం , ఎక్కడ అవకాశం ఉంటే అక్కడికి చేరే పచ్చి అవకాశవాది రేవంత్ రెడ్డి అనే విషయం రాష్ట్ర మొత్తానికి తెలుసన్నారు. నీతి నిజాయితీ, నైతిక విలువలకు పెద్దపీట వేసే కిషన్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదన్నారు.తెలంగాణ కోసం 1300 మంది ఆత్మబలిదానాలు చేసుకుంటే రేవంత్ రెడ్డి యే సోనియా గాంధీని బలిదేవత అని వ్యాఖ్యానించారని, ఇప్పుడు ఆమె ఆయనకు దేవత అయిందని ఎద్దేవా చేశారు.1300 మంది ఆత్మహత్యలు చేసుకుంటే... ఆ చితి మంటలపై చలి కాచుకున్న కాంగ్రెస్ పార్టీ, చివరకు గత్యంతరం లేని పరిస్థితుల్లో తెలంగాణ ఇచ్చిందే తప్ప తెలంగాణపై ప్రేమతో కాదనే విషయం మర్చిపోవద్దన్నారు. సోనియా గాంధీ కాళ్లు పట్టుకొని ముఖ్యమంత్రి ఆయన రేవంత్ రెడ్డి ఏదైనా విషయం మాట్లాడే ముందు సోయుండి మాట్లాడితే మంచిదన్నారు. ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు ఆశించకుండా, కేవలం తెలంగాణ ప్రజల కోసమే... బేషరతుకు నాడు తెలంగాణ బిల్లుకు మద్దతిచ్చిన పార్టీ బిజెపి అని, నేడు తెలంగాణ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని , . లక్షల కోట్ల రూపాయల నిధులు తెలంగాణకు ఇచ్చి రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న విషయాన్ని లెక్కలతో సహా మా కిషన్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో వివరించారనీ ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రేవంత్ రెడ్డి దయాదాక్షిణ్యాల మీద తెలంగాణ రాష్ట్రంలో 8 మంది ఎంపీలు విలువ లేదని, తెలంగాణ ప్రజలు ఓట్లు వేస్తే బిజెపి అభ్యర్థులు గెలిచారన్నారు. ముఖ్యంగా కిషన్ రెడ్డి



జనం మెచ్చిన నాయకుడని , అందుకే రాజకీయ ప్రస్థానం దయ దక్షిణాల మీద ఆధారపడి లేదని, స్వయంకృషితో కేంద్రమంత్రి స్థాయికి.వచ్చారన్నారు . అలాంటి వ్యక్తిపై అనవసర వ్యాఖ్యలు చేయడానికి రేవంత్ రెడ్డికి సిగ్గుండాలని, ఫేక్ గాంధీ కుటుంబానికి గులాం గా పనిచేసే రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డిని విమర్శించే నైతిక అర్హత లేదన్నారు. తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి , బలిదేవత సోనియా ఇచ్చిన వాగ్దానాలను మరిచి, వాటిని అమలు చేయలేక అసహనంతో అవాకులు, చెవాకులు వాగుతున్నారని, తెలంగాణ గడ్డ మీద సోనియమ్మ సంతకంతో ఇచ్చిన వాగ్దానాలు నిలుపుకోకపోతే, . సోనియాకు తెలంగాణ గడ్డపై అడుగుపెట్టే నైతికత లేదనీ , మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎట్ల గుణపాఠం చెప్పాలో ప్రజలు నిర్ణయిస్తారనీ ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## నవాబ్ పెట్ ప్రభుత్వ ఆసుపత్రి ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలి

**కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయమును ఆకస్మికంగా తనిఖీ చేశారు**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 తెలుగు వెలుగు :**

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్యాధికారులను ఆదేశించారు.మంగళవారం నవాబ్ పేట్ మండల పర్యటనలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చేపడుతున్న పనులు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థుల సమస్యలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. గర్భిణీ స్త్రీలను నిమిత్తం వేరే ఆసుపత్రులకు పంపించకుండా స్థానిక ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న మరమ్మత్తులను డిసెంబర్ 25 లోపు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులు చేపట్టే క్రమంలో నాణ్యత లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, 10 రోజుల తర్వాత మళ్లీ ఆసుపత్రిని సందర్శిస్తానని తెలిపారు. జిల్లాలో 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలోలో పనులు చేపట్టడం జరుగుతుందని, నవాబ్ పేట్ ఆసుపత్రి ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ వసతి గృహాలను సందర్శిస్తూ విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక క్యాంపులో నిర్వహించి ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రజల్లో ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రాథమిక పరీక్షలు చేపట్టాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన వృద్ధ మహిళ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల్లో ప్రబలుతున్న డెంగ్యూ, మలేరియా, టైఫాడ్, ఫుడ్ పాయిజన్ వంటి కేసులపై కూడా వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో నిర్వహిస్తున్న ఔట్ పేషెంట్, ఏఎంసీ తదితర రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు.అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.డార్మెంటరీ, పాఠశాల గదులను సందర్శించిన క్రమంలో విద్యార్థినీల చదువు, ఆరోగ్యం, కంటి సమస్యలను గురించి అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. పడక గదులు సరిపాడు సరిపోవడం లేవని విద్యార్థినీలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా విద్యార్థినిల సౌకర్యార్థం





ఏర్పాట్లను చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అంచనాలను సమర్పించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ ఆకస్మిక పర్యటనలో డిఎంహెచ్ఓ వెంకటరవణ, తహసిల్దార్ జయరాం, ఎంపీడీవో అనురాధ, పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ రోహిత్ లు ఉన్నారు.

## ఎమ్మెల్సీ దండే విఠల్ ని కలిసిన మున్నూరు కాపు సంఘం నాయకులు

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 19**

కాగజ్ నగర్: ఖానాపూర్ పట్టణ కేంద్రంలో ఇటీవలే 10 వ తేదిన జరిగిన మున్నూరు కాపు రైతు నాగలి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి అన్ని విధాలుగా అండగా నిలబడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రైతు నాగలి విగ్రహ దాత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ని ఖానాపూర్, తిమ్మాపూర్ మున్నూరు కాపు సంఘం నాయకులు నేడు కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్సీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కడుకుంట్ల రవి, క్యాషియర్ సిరిపురం నాగరాజు, మాజీ సర్పంచ్ లు బక్క శెట్టి లక్ష్మణ్ మరియు ఆకుల శీను, మాజీ వైస్ ఎంపీపీ అడిదెల రాజన్న, మాజీ యువజన సంఘం అధ్యక్షులు కొక్కుల ప్రదీప్, గూడ పురం సందీప్, సంఘ నాయకులు కౌట మహేష్ తదితరులు ఉన్నారు.



## సంక్షేమ పథకాలకు ఆధ్యురాలు ఇందిరా గాంధీ: ఆత్రం సుగుణక్క

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 19**

ఉట్నూర్ లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు, నివాళులర్పించిన ఆత్రం సుగుణక్క. దేశంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పేదరిక నిర్మూలనకు కృషి చేసిన నాయకురాలు స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని సుగుణక్క క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా సుగుణక్క మాట్లాడుతూ భారతదేశ మొదటి మహిళా ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆమె దేశానికి అనేక సేవలు చేశారని గుర్తు చేశారు. జాతీయ ఆహార భద్రతను తీసుకువచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. గరీబ్ హఠావో అను నినాదంతో ముందుకు వెళ్లారన్నారు. దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకువచ్చిన ఆమె ధీర వనిత అన్నారు. దేశం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవి అని కొనియాడారు. మహిళా సాధికారిత కోసం ఎంతో కృషి చేశారని, ఆమె ఆశయ సాధన కోసం రాహుల్ గాంధీ ఇందిరా ఫెలోషిప్ సంస్థను ఏర్పాటు చేసి మహిళలు రాజకీయాల్లో ఎదగటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సునిల్ జాదవ్, సుభాష్,విశాల్, రాజక్క తదితరులు పాల్గొన్నారు.



## హుస్నాబాద్ లో ప్రజా పాలన

# విజయోత్సవాలు.

**తెలంగాణ సాంస్కృతిక సారథి కళయాత్ర వాహనాలను ప్రారంబించిన మంత్రి పొన్నం ప్రభాకర్...**

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 19 )**

హుస్నాబాద్ లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు -2024 కి సంబంధించి సమాచార పౌర సంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారథి కళయాత్ర వాహనాలను ప్రారంబించిన మంత్రి పొన్నం ప్రభాకర్.మంగళవారం నుండి డిసెంబర్ 7 వరకు గ్రామగ్రామాన గత సంవత్సర కాలంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో చేపట్టిన కార్యక్రమాల పై అవగాహన కల్పించనున్న సాంస్కృతిక కళా బృందం.. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...సంవత్సర కాలంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను గ్రామగ్రామాన ప్రచారం చేయడానికి సమాచార తెలంగాణ ప్రభుత్వం పక్షాన 33 జిల్లాలలో ఇలాంటి వాహనాల ద్వారా ప్రజలలో అవగాహన కల్పిస్తుంది. మంగళవారం హుస్నాబాద్ లో ప్రారంభించారు... హుస్నాబాద్ ప్రాంత కళాకారులు కూడా చారిత్రాత్మక చరిత్ర లో ఉన్నారు.ప్రజలందరికీ చైతన్యం కలిగేలా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 110 కోట్ల మంది ప్రయాణం 3720 కోట్ల రూపాయలు విలువైన ఉచిత ప్రయాణం చేశారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ,ఆరోగ్య శ్రీ అమలు చేస్తున్నాం.పది సంవత్సరాల తరువాత 40 శాతం మెస్ చార్జీలు పెంచుకున్నాం..యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ,యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ లను ప్రారంభిస్తుంది ప్రజా పాలన ప్రభుత్వం చేసే కార్యక్రమాలు అవగాహన కల్పించాలి..అణిచివేత లేదు నియంతృత్వం లేదు.. స్వేచ్ఛా ఉంది.. ఎమ్మెల్యేలు మంత్రులను ఎవరినైనా కలవవచ్చు.మీ నిరసనలు తెలపవచ్చు..ఎవరినైనా కలవవచ్చు..ఇందిరమ్మ జయంతి సందర్భంగా ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమం గ్రామాల్లో అందరికి విస్తృతంగా ఆవాహన కల్పించాలన్నారు.



## బొల్లారంలో స్వర్గీయ ఇందిరా గాంధీ

# జయంతి వేడుకలు

**సంక్షేమం, అభివృద్ధికి మారుపేరు ఇందిరా గాంధీ పాలన..**

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి**

**తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరు 2024 నవంబర్ 19**

బొల్లారంలో స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు సంక్షేమం, అభివృద్ధిని దగ్గరికి చేసి భారతీయుల గుండెలో పదిలంగా నిలిచిన మహానాయకురాలు భారతదేశం తొలి మహిళా ప్రధాని, భారత రత్న ఇందిరా గాంధీ అని అన్నారు.ఆనాడు ఆ మహానేత ముందు చూపుతో చేపట్టిన సంక్షేమ పథకాల ఫలితంగా దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, జిఏంఆర్ యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి ఏం చేశారని

# విజయోత్సవాలు

**మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో కాంగ్రెస్ నేతలు చెప్పాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చారని విజయోత్సవాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. రైతు భరోసా ఎగ్గొట్టినందుకు విజయోత్సవామా అని నిలదీశారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా అని మండిపడ్డారు. లగచర్లలో రైతులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టినందుకు విజయోత్సవ సభలా అని విమర్శించారు.గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించడం లేదా అని మండిపడ్డారు. విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. దళితులు, గిరిజనులపై దాడులు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఉచిత బస్సు పథకం తుస్సుమన్నదని చెప్పారు.బీఆర్ఎస్ నాయకుల అరెస్టులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాపాలన కాదని, ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన అని దుయ్యబట్టారు. ఉద్యమాల గడ్డ వరంగల్ నుంచి ముఖ్యమంత్రి పతనం ప్రారంభమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు నెరవేర్చకుండా విజయోత్సవ సభలు నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. రైతులను మోసం చేసినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఒక్క ఇల్లు ఇవ్వకుండా ఉన్న ఇండ్లు కూలగొట్టినందుకు సంబురాలా అని నిలదీశారు. హామీలు అమలు చేస్తామని మాట తప్పిన సీఎం ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.



# కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాను వణికిస్తున్న చలి

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 19**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జుర్ మండలంలోని చాలా గ్రామాల్లో చలి తీవ్రత చాలా పెరిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రత బాగా పెరిగింది. బెజ్జూరు మండలంలోని చాలా గ్రామాలలో నిన్న రాత్రి 13 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు తెలిపారు. జైనూరు, కెరమెరి, రెబ్బెన మండలాలలోని చాలా గ్రామాలలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి, రానున్న రోజుల్లో ఉష్ణోగ్రత మరింత పడిపోయే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఆస్తమా వ్యాధిగ్రస్తులు జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



# నగరంలో ఐటీ దాడుల కలకలం..

**స్వస్తిక్ రియల్టర్ కంపెనీలో కొనసాగుతోన్న సోదాలుషాద్‌నగర్ ప్రాంతంలో.. ఓ ఎంఎన్‌సీ కంపెనీకి రూ.300 కోట్ల విలువైన భూమిని అమ్మకాలు**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

హైదరాబాద్ మహానగరంలో మరోసారి ఐటీ దాడులు కలకలం రేపుతున్నాయి. ఇవాళ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ స్వస్తిక్ రియల్టర్ కంపెనీలో ఐటీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆ సంస్థ నిర్వాహకులైన కల్పన రాజేంద్ర, లక్ష్మణ్ నివాసాలతో పాటు షాద్‌నగర్, చేవెళ్ల, బంజారాహిల్స్ కార్యాలయాలతో సహా మొత్తం మూడు చోట్ల ఏకకాలంలో దాడులు కొనసాగుతున్నాయి. ఇటీవలే స్వస్తిక్ గ్రూప్ షాద్‌నగర్ ప్రాంతంలో.. ఓ ఎంఎన్‌సీ కంపెనీకి రూ. 300 కోట్ల విలువైన భూమిని అమ్మింది. అయితే, బ్యాలెన్స్ షీట్స్‌లో భూ విక్రయానికి సంబంధించి లెక్కలు చూపలేదనే ఆరోపణ నేపథ్యంలో ఐటీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు.




# స్వర్గీయ దివంగత ప్రధాని ఉక్కుమహిళ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటం వద్ద నివాళ్ళు అర్పించిన

**జిల్లా కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ హాఫీజుద్దీన్,**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూసుమంచి మండల కేంద్రంలోని మినీ గాంధీభవన్ లో నిర్వహించిన స్వర్గీయ దివంగత ప్రధాని ఉక్కుమహిళ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటం వద్ద నివాళ్ళు అర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ హాఫీజుద్దీన్, కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎం.పి.పి జుకూరి గోపాల్ రావు, కూసుమంచి మాజీ ఎం.పి.టి.సి మాదాసు ఉపేందర్ ,మాజీ సర్పంచ్ చెన్నా మోహన్ , సాజీద్ పాషా ,లింగారెడ్డి ,దాసోజు వెంకటేశ్వర్లు, బొల్లికొండ శ్రీను, బానోత్ పీర్యా నాయక్, భారీ వీరభద్రం, గుండా భూపాల్ రెడ్డి,కూసుమంచి గణపేస్వరాలయం పాలక మండలి చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి , మొహమ్మద్ రఫీ, చిన్నం సంగయ్య ,బెల్లంకొండ వెంకన్న, చాట్ల పరుశు రామ్,గుడుపూడి రాధాకృష్ణ, అలేటి రాంబాబు,గుండా బుచ్చిరెడ్డి,కందుల వెంకన్న,బస్సా మాధవరెడ్డి,తేజావత్ బిక్షం,షేక్ నాగుల్ మీరా, తేజావత్ సైదా నాయక్,తిర్మల్ తదితరులు పాల్గొన్నారు



# నేటి యువత ఇందిరాగాంధీ ని ఆదర్శంగా తీసుకోవాలి.

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 19)**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్, ఆదేశాల మేరకు స్వర్గీయ మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరా గాంధీ 107 వ జయంతి సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో వేడుకలు..హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నేతలు పూల వేసి నివాళులర్పించారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ...ఇందిరాగాంధీ ఆలోచన ప్రజలకు న్యాయం చేయాలి, గరిబి హటావో, బ్యాంకుల జాతీకరణ, అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశవ్యాప్తంగా ఉక్కు మహిళాగా పరిపాలన దక్షతగా ఇంద్ర గాంధీ, పాలించారని ప్రపంచంలోనే తనకంటూ ఒక గుర్తింపు తీసుకొని వచ్చారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల పట్టణ కాంగ్రెస్, నాయకులు,మహిళ నాయకురాల్లు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.



# జైనూరు మండలం రాసి మెట్ట అడవి ప్రాంతంలో పులి సంచారం

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 19**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని రాసిమెట్ట అటవీ ప్రాంతంలో పులి సంచారం ఉన్నట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. వారం రోజుల క్రితం తీర్యని అటవీ ప్రాంతంలో సంచరించిన పులి, గత రెండు రోజులుగా రాసిమెట్ట అటవీ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు పులి పాదముద్రలతో పాటు పులి దాడిలో మరణించిన ఆవు కళేబరాన్ని సైతం గుర్తించారు. ఆసిఫాబాద్ డిఎఫ్ఓ నీరజ్ కుమార్ ఆ అటవీ ప్రాంతాన్ని పర్యవేక్షించారు. పులి రాసిమెట్ట అటవీ ప్రాంతంలోనే సంచరిస్తున్నట్లు, బేస్ క్యాంపులు ఏర్పాటు చేసి పులి అడుగుజాడలను ట్రాకింగ్ చేయాలని సూచించారు. అటవీ ప్రాంతానికి దగ్గర ఉన్న రైతులు ఎవరు పొలాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్త వహించాలని నీరజ్ కుమార్ డీఎఫ్ఓ తెలిపారు.



# నగరంలో ఐటీ దాడుల కలకలం..

**స్వస్తిక్ రియల్టర్ కంపెనీలో కొనసాగుతోన్న సోదాలుషాద్‌నగర్ ప్రాంతంలో.. ఓ ఎంఎన్‌సీ కంపెనీకి రూ.300 కోట్ల విలువైన భూమిని అమ్మకాలు**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

హైదరాబాద్ మహానగరంలో మరోసారి ఐటీ దాడులు కలకలం రేపుతున్నాయి. ఇవాళ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ స్వస్తిక్ రియల్టర్ కంపెనీలో 50వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ పంచాయితీ రాజ్ ఏఈ పాండురంగారావు..జోగులాంబ గద్వాల జిల్లా:ఎర్రవల్లి మండలం రాజశ్రీ గార్లపాడు గ్రామంలో.. మైనారిటీ షాదిఖానా భవన నిర్మాణ పనులకు బిల్లులు చేయడానికి ఓ వ్యక్తి నుంచి 50,000 రూపాయల లంచం తీసుకుంటూ..ఎర్రవల్లి చౌరస్తాలో రెడ్ హ్యాండెడ్ గా అధికారులకు పట్టుబడిన ఇటీక్యాల మండల పంచాయితీ రాజ్ ఏఈ పాండురంగారావు..... ఐటీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆ సంస్థ నిర్వాహకులైన కల్పన రాజేంద్ర, లక్ష్మణ్ నివాసాలతో పాటు షాద్‌నగర్, చేవెళ్ల, బంజారాహిల్స్ కార్యాలయాలతో సహా మొత్తం మూడు చోట్ల ఏకకాలంలో దాడులు కొనసాగుతున్నాయి. ఇటీవలే స్వస్తిక్ గ్రూప్ షాద్‌నగర్ ప్రాంతంలో.. ఓ ఎంఎన్‌సీ కంపెనీకి రూ. 300 కోట్ల విలువైన భూమిని అమ్మింది. అయితే, బ్యాలెన్స్ షీట్స్‌లో భూ విక్రయానికి సంబంధించి లెక్కలు చూపలేదనే ఆరోపణ నేపథ్యంలో ఐటీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు.




# ప్రజా విజయోత్సవాలు

**అదిలాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి:-**

ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు కార్యక్రమం సందర్భంగా మంగళవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామల దేవి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం వద్ద ప్రచార రథాల ను జెండా ఊపి ప్రారంభించారు.




# తెలంగాణ సచివాలయం లో వాస్తు మార్పులు

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)**

రాష్ట్ర సచివాలయంలో స్వల్ప వాస్తు మార్పులు జరుగుతున్నాయి. తూర్పు వైపు ఉన్న ప్రధాన ద్వారాన్ని(బాహుబలి ద్వారం) మూసివేస్తున్నారు. ఇందులో భాగంగా తలుపులు తీసేసి ఆ ప్రాంతంలో రేకులు ఉంచారు. ఈశాన్యం గేటుకు తూర్పు వైపున ప్రధాన ద్వారం రానుంది. ఇక్కడ మరో గేటును ఏర్పాటు చేస్తారు. మిగతా గేట్లను యథావిధిగా ఉంచనున్నారు. డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ ఉండడంతో ఆ లోపు వాస్తు మార్పులు పూర్తిచేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు..




# సంగారెడ్డి జిల్లా గ్రంథాలయములో విద్యార్థులకు వ్యాస రచన పోటీ

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

జిల్లా గ్రంథాలయ సంస్థ, సంగారెడ్డి అధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం యందు ఈ కార్యక్రమంను గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ జి.అంజయ్య గారు , గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి వసుంధర గారి సమక్షంలో వారోత్సవాలలో భాగంగా ఐదవ రోజు" పాఠశాల స్థాయి విద్యార్థులకు "యువతపై సామాజిక మాధ్యమం యొక్క ప్రభావం" అనే అంశంపై వ్యాస రచనము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు వారి వేంట ఉపాధ్యాయులు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి లైబ్రేరియన్ యస్.వంశీ కృష్ణ, సహాయ గ్రంథపాలకులు ఆర్.శ్రీనివాస్, సిబ్బంది వరలక్ష్మి, సావిత్రి, మంజుల పాల్గొన్నారు.



## జోగులాంబ గద్వాల జిల్లా
## అనంత హాస్పిటల్ నందు ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

గద్వాల్ జిల్లా కేంద్రంలోని అనంత హాస్పిటల్ నందు ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలు జన్మనిచ్చారు అందులో ఒక పాప, ఇద్దరు బాబులు జన్మించారు. వారు ముగ్గురు కూడా ఆరోగ్యంతో ఉన్నారు. ఈ శాస్త్ర చికిత్సలో డాక్టర్ అశ్విని , డాక్టర్ వినీషారెడ్డి, పిల్లల డాక్టర్ బిందు సాగర్ పాల్గొన్నారు



# షాద్ నగర్ లో ఐటి సోదాలతో హడల్

**షాద్ నగర్ ప్రముఖ వ్యాపారులపై ఐటి దాడులు**

**లెక్కలు ఆరా తీస్తున్న అధికారులు**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఐటీ సోదాలు జరుగుతున్న తరుణంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రాంతంలో ఎలికట్ట వద్దగల స్వస్తిక్ గ్రూప్ కంపెనీలు, స్థిరాస్తి సంస్థల్లో తనిఖీలు చేశారు. బేగం బజార్, బంజారాహిల్స్, షాద్ నగర్ సహా మరో రెండు చోట్ల సోదాలు జరిగాయి. ఉదయం నుంచి ఐటీ అధికారులు బృందాలుగా విడిపోయి ఇందులో పాల్గొన్నారు. షాద్ నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారులు ఇరువురి ఇళ్లలో కూడా ఐటి సోదాలు జరుగుతుండడం గమనార్హం. ఎలుకట్ట వద్ద భూముల విక్రయం అదేవిధంగా సదరు కంపెనీలకు ఉన్న ఆర్థిక లావాదేవీలు తదితర వ్యవహారాలపై షాద్ నగర్ పట్టణంలో కూడా ఈ ఐటి సోదరులు జరుగుతున్నాయి. స్థానిక వ్యాపారస్తులపై కూడా ఐటీ సోదాలు జరుగుతుండడంతో హడల్ మొదలైంది..




# ఎంత మంది పిల్లలున్నా ఎన్నికల్లో పోటీ చేయొచ్చు

**- ఏపీ పంచాయతీ సవరణ బిల్లుకు ఆమోదం..!!**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

అమరావతి: ఏపీ అసెంబ్లీ పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది. పట్టణ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ నిబంధనలు మారనున్నాయి. తాజాగా చేసిన చట్ట సవరణ ప్రకారం ఎంత మంది పిల్లలున్నా నేతలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉంటుంది.జనాభా వృద్ధిరేటు పెంపులో భాగంగా ఏపీ మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాలకు నేడు శాసనసభలో ఆమోదం లభించింది. పంచాయతీ రాజ్ సహా పలు చట్టాలకు ఏపీ శాసనసభ ఆమోదం తెలిపింది. మండలిలో ఈ బిల్లులకు ఆమోదం వచ్చాక, గవర్నర్ ఆమోదం పొందితే ఈ బిల్లులు చట్ట రూపం దాల్చనున్నాయి....



# 317 జీ.వో బాధితులకు అండగా ఉంటా..

- పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి పెద్దన్న పాత్ర పోషిస్తా...
- టెట్ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగుల కోసం ఉచిత యాప్
- జగిత్యాల పట్టణంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 19**

రాష్ట్రవ్యాప్తంగా 317 జీవో ప్రకారం ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులను స్థానికతను దృష్టిలో ఉంచుకొని వారి సొంత జిల్లాలకు బదిలీ చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తానని పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు... మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో పలువురు పట్టబద్ధులను,న్యాయవాదులను, పెన్షనర్లను కలిసి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పట్టభద్రులు , నిరుద్యోగులు ప్రైవేటు యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఒక పెద్దన్న పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా టెట్ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత యాప్ రూపొందించి వారికి సహకారం అందిస్తున్నట్లు వెల్లడించారు.. ప్రైవేటు విద్యాసంస్థల నుండి ఒక విద్యావేత్తగా తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని.. ప్రైవేటు యాజమాన్యాల హక్కుల పోరాటానికి ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తానని అన్నారు.. గతంలో గెలిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు రాజకీయాలకే పరిమితమయ్యారని..ఉద్యోగ నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదని.. రాజకీయ పునరావసం కోసమే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారని.. గెలిచిన తర్వాత పట్టభద్రుల సమస్యలను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు... తనను ఎమ్మెల్సీగా గెలిస్తే ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ తో పాటు, వారి యాజమాన్యాలతో మాట్లాడి వారికీ ( ఎంబీఎస్ ) మినిమం బేసిక్ శాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదలకై కృషి చేస్తానని అన్నారు.. ఔట్సోర్సింగ్,,పార్ట్ టైం, గెస్ట్ లెక్చరర్ లకు ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 010 పద్దు ద్వారా జీతాలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు...అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు కు కృషి చేస్తానని అన్నారు..చాలా చోట్ల కోర్టు భవనాలలో మౌలీక సదుపాయాలు లేక శిథిలావస్థలో ఉన్నాయని..కొన్నిచోట్ల అద్దె భవనాల్లో కోర్టులు నడుస్తున్నాయని.. న్యాయవాద వృత్తిలోకి విచ్చేస్తున్న యువ న్యాయవాదులకు ప్రభుత్వం తరఫున5 వేల గౌరవ వేతనం ఇప్పించెందుకు కృషి చేస్తానని అన్నారు... ఓటు నమోదు చేసుకొని పట్టభద్రులకోసం నవంబర్ 23 నుండి డిసెంబర్ 09 వరకు ఎలక్షన్ కమిషన్ అవకాశం కల్పించిందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు...రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.









## వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు.

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివెలు సమ్మిరెడ్డి...**

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 19 )**



శంకరపట్నం మండలం పరిధిలో వడ్ల కొనుగోలు కేంద్రంలో అధికారులు , మిల్లర్లు కుమ్మక్కై రైతుల ను నిలువు దోపిడి చేస్తున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి ఆరోపించారు. మంగళవారం రోజున శంకరపట్నంలో ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రాల్లో 40 కిలోల కాను 42 కిలోలు తూకం వేస్తూ, అదనంగా ఒక ట్రాక్టర్కు క్వింటాల్ ధాన్యాన్ని మిల్లర్లు కట్ చేస్తున్నారని తెలిపారు.తరుగు, తేమ పేరుతో ఒక్కొక్క రైతు నుండి ఒక లోడుకు రెండు క్వింటాలు ధాన్యాన్ని అదనంగా తూకం వేస్తున్నారన్నారు. ముఖ్యంగా 40 కిలోల సంచి వేసి మాత్రమే కొనుగోలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మాదిరిగానే అధికంగా తూకం వేస్తూ రైతులను మోసం చేస్తుందన్నారు. కనుక రేపటినుండి కొనుగోలులో 40 కిలోలు సంచి తో మాత్రమే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొనుగోళ్ల విషయంలో రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

## పత్తి కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో ముఖాముఖిలో పాల్గొన్నా

**జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఈరోజు కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగే రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య గారు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి గారు వరి పంట అవశేషాలను తగలబెట్టడం ద్వారా కలిగే దుష్ప్రభావాల గురించి రైతులకు వివరించారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు ధాన్యం మరియు పత్తి కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. అనంతరం కూసుమంచి మరియు నేలకొండపల్లి ఏఈఓ లతో పామాయిల్ పంట సాగుపై సమీక్షించారు. కిష్టాపురం గ్రామంలో ఇటీవల నాటిన పామ్ ఆయిల్ మొక్కలను జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ గారితో కలిసి సందర్శించారు. అనంతరం జక్కేపల్లి గ్రామంలో పంట అవశేషాలు తగలబెడుతున్న రైతుల పొలాలని సందర్శించి , ఈ విధంగా చేయడంవల్ల కలిగే దుష్ప్రభావాలను రైతులకు వివరించారు. వరి కొయ్యలను భూమిలో కలియదున్నడం ద్వారా భూమి యొక్క భౌతిక స్థితి మెరుగుపడుతుందని, భూమిలో సేంద్రీయ కర్బనం పెరుగుతుందని , వాతావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని , భూమిలోని తేమ శాతాన్ని కాపాడవచ్చు అని రైతులకు తెలియజేశారు. అనంతరం జక్కేపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం మండలంలోని పాలేరు, జుజ్జులరావుపేట, కూసుమంచి మరియు నేలపట్ల గ్రామాలలోని ఎరువుల దుకాణాలను సందర్శించారు. డీలర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎమ్మార్పీ ధరకు మించి విక్రయించరాదని తెలిపారు. ఎరువుల వ్యాపారులందరూ ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ కు లోబడి వ్యాపారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సరిత, కూసుమంచి మరియు నేలకొండపల్లి వ్యవసాయ అధికారులు వాణి ,రాధ , టెక్నికల్ ఏవో అరుణ, ఉద్యాన అధికారి అపర్ణ, కూసుమంచి మరియు నెలకొండపల్లి మండలాల వ్యవసాయ విస్తరిణాధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.






## అనాథలకు, అభాగ్యులకు అండగా నిలబడదాం..

**మానసిక రోగులకు పునర్జన్మఇవ్వడంఅభినందనీయం..**

**మాతృదేవోభవ ఆనాధశ్రమ సేవలు ప్రశంసనీయం..**

**ఆశ్రమ నిర్వాకులను శాలువాతో సత్కరించి అభినందించిన నీలం మధు..**

**సంగారెడ్డి జిల్లాతెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

ఆనాథలకు, అభాగ్యులకు, మానసిక రోగులకు అండగా నిలబడి సంపూర్ణ సహకారం అందిద్దామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.గురువారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల పరిధిలోని నాదర్ గుల్ గ్రామ పరిధిలో గట్టు గిరి గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాతృదేవోభవ ఆనాథఆశ్రమంలో మానసిక రోగికి పునర్జన్మ ఇచ్చి ఆశ్రయం కల్పించే కార్యక్రమంలో నీలం మధు పాల్గొన్నారు. అంతకుముందు ఆశ్రమ ఆవరణలో ఉన్న శివుడుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ మానసిక రుగ్మతలతో బాధపడుతున్న అభాగ్యులతో పాటు ఆనాథలకు అండగా నిలబడి చేరదిస్తున్న మాతృదేవోభవ అనాథశ్రమ సేవలను ఆయన కొనియాడారు.నా వంతుగా వారికి సంపూర్ణ సహకారాలను అందిస్తానన్నారు.సామాజిక సేవలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరూ ఇలాంటి సంస్థలకు చేయుతానందించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆశ్రమంలో 135 మందికి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం మల్లేష్, భరత్, శ్రీధర్, బాలు, ఆశ్రమం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు,




## మత్స్యకారుల దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ.

**పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా.....**

**(తెలుగు వెలుగు ప్రతి నిధి కరీంనగర్ నవంబర్ 19)**

ముదిరాజ్ గుండెల్లో చైతన్య ఎజెండా అంటూ మొట్టమొదటిసారిగా “ముదిరాజులే మత్స్యకారులు” అనే నినాదంతో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నవంబర్ 21, 2014 నాడు ఆవిర్భవించిన సంఘమే తెలంగాణ ముదిరాజ్ మహాసభ,ఆవిర్భావం నుండి నేటి వరకు ప్రభుత్వం ను మెప్పించి, ఒప్పించి తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల జీవితాలలో గణనీయమైన మార్పు తీసుకువచ్చిన సంఘం తెలంగాణ ముదిరాజ్ మహాసభ.ప్రతి గ్రామంలో, పట్టణంలో, జిల్లా కేంద్రము రాష్ట్ర కేంద్రంలో ముదిరాజు జెండా ఎగురవేస్తూ , ర్యాలీ సంబరాలతో తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించుకుందాం అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా హుజురాబాద్ మండల కేంద్రంలో పోస్టరు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ అధ్యక్షురాలు బండారి లావణ్య ముదిరాజ్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ గొడుగు సమ్మయ్య ముదిరాజ్ మహాసభ హుజురాబాద్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు ఈర్ల కావ్య ముదిరాజ్ డైరెక్టర్ గొడుగు రాజశేఖర్ చెల్పూరు ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బండారి శ్రీనివాస్, రాజపల్లి మహాసభ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్, గంట రాజేందర్, ఈర్ల స్రవంతి, ఈర్ల సాయి, రాజేందర్, బిక్షపతి, గొడుగు కవిత, గొడుగు రాజమణి, వనమాల కోమల, లక్ష్మి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.

**మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు...**

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 19 )**

భారతదేశ మాజీ తొలి మహిళా ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ 107 వ జయంతి కార్యక్రమాన్ని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్, ఆదేశాల మేరకు ఇల్లంతకుంట మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ..పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉక్కు మహిళ వీర వనిత గరీబ్ హటావో నినాదంతో పేదరికాన్ని తొలగించి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో పిలుపునిచ్చి అన్ని రంగాల అభ్యున్నతికి కృషి చేశారు అన్నారు. ఇందిరమ్మ ఇప్పటికీ పేదల సంక్షేమ సిద్ధాంతం ఆమెనే స్ఫూర్తిదాయకం బ్యాంకుల జాతీయకరణ భూ సంస్కరణలు తీసుకొచ్చి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండలం లోని 18 గ్రామాల సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ ఉక్కు మహిళగా పేరుగాంచిన ధీశాలి స్వర్గీయ ఇందిరా గాంధీ..

**సంక్షేమం, అభివృద్ధికి మారుపేరు ఇందిర పాలన..**

**ఇందిరా గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ పాలన..**

**నీలం మధు ముదిరాజ్..**

**తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరు 2024 నవంబర్ 19**

ప్రపంచ దేశాలలో ఉక్కు మహిళాగా మాత్రమే కాకుండా తన పాలన దక్షతతో పేరుగాంచిన వీరవనిత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ అని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకొని చిట్కూల్ లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయాంలో పేదలకు ఆమె అందించిన సంక్షేమాని స్మరించుకుంటూ ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పేదలకు సంక్షేమం, అభివృద్ధి ని దగ్గరికి చేసి భారతీయుల గుండెలో పదిలంగా నిలిచిపోయారని తెలిపారు. ఆనాడు ఆ మహానేత ముందు చూపుతో చేపట్టిన సంక్షేమ పథకాల ఫలితంగా దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తుందని స్పష్టం చేశారు.




## రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, మద్దతు ధర బోనస్...

**48 గంటల్లో ధాన్యం డబ్బులు రైతు ఖాతాలు జమ చేయాలి:**

**సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జీ బండి రమేష్...**

**-కూసుమంచి తెలుగు వెలుగు ప్రతినిధి**

ధాన్యం పండించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర తో పాటు, బోనస్ ను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మిన రైతులకు 48 గంటల్లో ధాన్యం డబ్బులను రైతు ఖాతాలో జమ చేయాలని సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జీ బండి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని యడవల్లి పద్మా రెడ్డి భవనంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... రైతు పండించిన సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటా కు రూ.500 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానని ప్రకటించింది. అలాగే రైతు ధాన్యం అమ్మిన 48 గంటల్లోనే రైతు ఖాతాలో ధాన్యం డబ్బులను జమ చేస్తానని కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ నేటి కూడా రైతులకు డబ్బును 48 గంటల్లో జమ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, పోయిన యాసంగి పంటల సమయంలో నీళ్లు లేక మండలంలో రైతుల పంటలు ఎండి తీవ్రమైన నష్టాలను చవిచూశారని, అలాగే ఈ వర్షాకాలం పంటల వేసిన కొద్ది రోజులకే అధిక వర్షాలతో వరదలు వచ్చి పంట మొత్తం మునిగిపోయి, పొలాలు మొత్తం ఇసుకమేటలుగా మారాయని గుర్తు చేశారు. ఇలా మండలంలో ఈ సంవత్సర కాలం మొత్తం రైతులు తీవ్రమైన వంట నష్టం జరిగి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినా సన్న రకం వడ్లకు మద్దతు ధర రూ .2320, బోనస్ రూ .500 కలిపి రూ .2820 లను 48 గంటల్లో రైతు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. మండల ఇన్చార్జి బుగ్గవీటి సరళ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇస్తానన్న ఇందిరమ్మ ఇళ్లను అర్హులకే కేటాయించాలని, ఇండ్ల ఎంపిక లో అవకతవకలకు తావులేకుండా చూసుకోవాలని, గ్రామాలలో ఇందిరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని ఇందిరమ్మ కమిటీలలో సభ్యులుగా ఉన్నారని, అలా కాకుండా ప్రతి గ్రామంలో అఖిలపక్షాన్ని ఏర్పాటుచేసి, ఆ కమిటీల ద్వారానే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని, అలాగే గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన లబ్ధిదారులు ఎంపిక చేయాలని ఆమె కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మహిళకు ప్రతినెల రూ .2500 ఇస్తానని చెప్పి నేటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని, తక్షణమే ప్రతి మహిళకు రూ. 2500 అందజేయాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శీలం గురుమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ (రాజు) మల్లెల సన్మతరావు, యడవెల్లి రమణారెడ్డి, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో ముందుకు..

## పిలుపునిచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర నేత మద్దినేని స్వర్ణ కుమారి

## ఎంపీ రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో

## ఘనంగా ఉక్కు మహిళ జయంతి వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఖమ్మం: దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి అందించిన సంక్షేమ పాలన స్ఫూర్తితో తెలంగాణలో ముందుకు సాగుతున్నామని కాంగ్రెస్ రాష్ట్ర నేత మద్దినేని స్వర్ణకుమారి అన్నారు. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి ఉక్కు మహిళ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, శ్రేణులను ఉద్దేశించి స్వర్ణకుమారి మాట్లాడుతూ.. గరీబీ హటావో ( పేదరికాన్ని పారదోలుదాం ) అంటూ.. అట్టడుగు వర్గాలు, సామాన్యుల సంక్షేమానికి ప్రధానిగా పెద్దపీట వేశారని తెలిపారు. బ్యాంకుల జాతీయ కరణ, 20 సూత్రాల కార్యక్రమం, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి వేసిన బాటలు, అమలు చేసిన సంస్కరణలతో దేశాభివృద్ధికి విశేష కృషి చేశారని చెప్పారు. ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతోందని అన్నారు. ఉభయ జిల్లాల అభివృద్ధికి.. మంత్రులు పొంగులేటి, భట్టి, తుమ్మల నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యస్థాపనకు అంతా కృషి చేద్దామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యం బాబు, నాయకులు ఇమామ్ బాయ్, కృష్ణారెడ్డి, ప్రతిభా రెడ్డి, విప్లవ కుమార్, శ్రీకళా రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## దేశద్రోహులం కాదు దళితులం కేసులు ఎత్తివేసి..

# దళిత బంధు వెంటనే ఇవ్వాలి.

## ఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్..

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 19)**

దళిత బంధు కోసం పోరాడే మేమంతా దేశద్రోహులం కాదని, దళితులమని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్, కరీంనగర్ పర్యటనలో భాగంగా ముందస్తుగా అదుపులోకి తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడారు. దళితుల అభ్యున్నతి కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పైలెట్ ప్రాజెక్టుగా హుజురాబాద్ లో ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని అన్నారు. నియోజకవర్గంలో సుమారు 5000 మంది దళితులకు రెండో విడత దళిత బంధు రాలేదని, వారి అకౌంట్లను ఫ్రీజ్ చేసి ప్రభుత్వం రెండో విడత ఆపివేశారని అన్నారు. వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేసి రెండో విడత దళిత బంధు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత బందు కోసం పోరాడితే తామేమి దేశద్రోహం కాదని,తమకు రెండో విడత దళిత బంధు అందిస్తే ధర్నాలు,రాస్తారోకోలు ఎందుకు చేస్తామని ఆయన ప్రశ్నించారు. దళిత బందు కోసం శాంతియుతంగా ధర్నా చేస్తే తమపై కేసులు ఎందుకు నమోదు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. దళితులందరికీ దళిత బంధు అందిస్తే రోడ్లు ఎక్కాల్సిన అవసరం తమకు లేదని అన్నారు. తమపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితుల పట్ల వివక్ష చూపకుండా వెంటనే దళిత బంధు అందరికీ అందించాలని ఆయన కోరారు.



# రామగుండం లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 19 )**

రామగుండం నియోగికవర్గ శాసన సభ్యులు ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ నేతృత్వంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయరాజ్ ఆధ్వర్యం లో భారతదేశపు మహిళా ప్రధానమంత్రి , ఉక్కు మహిళా స్వర్గీయులు ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు%ౌ%ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగరపాలక మేయర్ బంగి అనిల్ కుమార్ , కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు హాజరయ్యారు..ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు మాట్లాడుతూ.. భారతీయ మహిళా శక్తికి,ధైర్యసాహసాలకు ప్రతీక ఇందిరా గాంధీ అని అన్నారు.దొరతనం, జామీందారీ వ్యవస్థను అంతంచేసిన ధీశాలి , హరిత విప్లవంతో పంటల ఉత్పత్తిని పెంచిన అన్నపూర్ణ , గరీభీ హటావో నినాదం తో పేదరికాన్ని, అసమానతల్ని తగ్గించిన మహానేత. బ్యాంకింగ్ వ్యవస్థ ను జాతీయం చేసి,అలీన విధానమే కాదు అణుబాంబు పరీక్షనూ చేపట్టిన ఉక్కుమహిళ ఇందిరా గాంధీ అని అన్నారు.భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ దేశ ప్రగతికీ కృషి చేస్తామనరు%ౌ%.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ఎండీ ముస్తఫా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్ నాయకులు కాల్వ లింగ స్వామి , గట్ల రమేష్ ,సింహాచలం , నాయిని ఓదెలు యాదవ్ , కౌటం సతీష్ , , దొంతుల కిరణ్ , చొప్పరి శ్రీనివాస్ , ఎట్ట%శీ% కృష్ణ , ఆడెపు రవి , భాస్కర్ , గుంపుల తిరుపతి యాదవ్ ,నజీముద్దీన్ , నజీం , పంజా శ్రీనివాస్ , శివ ప్రసాద్ , మారంగుల రమేష్ , యుగేందర్ , కొప్పుల శంకర్ , మాటేటి సతీష్ , రాచకొండ కోటీశ్వరులు , బోయిని మల్లేష్ యాదవ్ , రోహిత్ , దినేష్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఘనంగా భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహావిష్కరణ.

## ముఖ్యఅతిథిగా మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, డా.కవ్వంపల్లి అనురాధ...

**( తెలుగు వెలుగు ప్రతి నిధి కరీంనగర్ నవంబర్ 19 )**



కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండల కేంద్రంలో నేడు భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహవిష్కరణ వేడుక ఘనంగా నిర్వహించారు,ముందుగా ఇల్లంతకుంట ఎస్సి కాలనీ నుండి ఇల్లంతకుంట బస్టాండ్ వరకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ నాయకులతో పాదయాత్రగా వెళ్ళి ఇందిరా గాంధీ విగ్రహ ఆవిష్కరణ చేసి అనంతరం జరిగిన సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా.కవ్వంపల్లి అనురాధ మాట్లాడుతూ...రెండు సంవత్సరాల క్రితం గన్నేరువరం మండల కేంద్రంలో పోలీస్ నిర్బంధాల మధ్య కోర్టు పర్మిషన్ తో జరుపుకోన్నాం అది చాలా బాధాకర సంఘటన,టీపీసీసీ అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి మన నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పుడు తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరా గాంధీ విగ్రహవిష్కరణ చేసుకున్నాం,నేడు మన ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఇంత ఘనంగా ఇందిరా గాంధీ విగ్రహవిష్కరణ చేసుకుంటున్నాం ఎప్పుడో జరుగల్సిన కార్యక్రమం అనివార్య కారణాల వల్ల ఆలస్యం జరిగింది..ఈరోజుకు కూడా ప్రతిరోజు ఇందిరమ్మ పేరు తల్చుకుంటు ఉంటున్నాం అంటే ఎంత గొప్ప నాయకురాలో తెలుసుకోవచ్చు ఇందిరమ్మ పేరుతో ఇండ్లు ఇచ్చాము ,ఇందిరా క్రాంతి పథకం ద్వారా వడ్లు కొనుగోలు చేస్తూన్నాం,దేశంలో మహిళలకు అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పిస్తూ మహిళలకు విద్యను అందించడానికి కృషి చేశారు,నేడు మన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కూడా అదే బాటలో విద్య, వైద్యం విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నారు,గతంలో పల్లె పల్లెకు కవ్వంపల్లి - గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించి ప్రతి ఇంటికి తిరిగాం మనల్ని ఆదర్శంగా తీసుకొని చాలా మంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఈ కార్యక్రమం కొనసాగించారు,ఇప్పుడు కూడా మనం విద్య,వైద్యానికి ప్రాధాన్యత ఇస్తూ మన నియోజకవర్గంలోనీ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి ఉత్తమ ఫలితాలు సాధించి రాష్టంలో మన నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపడమే మన లక్ష్యం అన్నారు..వైద్యం విషయంలో ఎవరు వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ కానీ, ఎల్వోసిలు కానీ ఇవ్వడంలో ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉంటున్నారు ఏ నాయకుడి రీకమండేషన్ లేకుండా ఎవరైనా ఆఫీస్ కి వచ్చి పని చేయించుకోవచ్చు అన్నారు,ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ...మన మాజీ ప్రధాని ఇందిరా గాంధీ భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయకరణ చేసి మన దేశంలో ఆనాడే విదేశీ వస్తువులను బహిష్కరించిటువంటి వీర వనిత ఇందిరా గాంధీ 1975 లో ఇండ్లు లేని పేద ప్రజలకు ఇండ్లు అందించారు భూమి లేని నిరుపేదలకు భూమినీ అందించారు,ల్యాండ్ సీలింగ్ చట్టం ద్వారా భూస్వాముల నుండి భూమినీ తీసుకొని పేద ప్రజలకు అందించాలని గొప్ప గొప్ప నిర్ణయాలు తీసుకున్న చరిత్ర ఇందిరా గాంధీ ది గతంలో మనం నిర్భందాల మధ్య ఇందిరా గాంధీ విగ్రహవిష్కరణలు చేసుకున్నాం కానీ ఈరోజు చాలా సంతోషంగా ఇంత ఘనంగా జరుపుకుంటున్నాం.భారతదేశ అభివృద్ధి చేయాలనీ శాంతి భద్రతల విషయంలో దేశ రక్షణ కోసం ఆమె చేసిన కృషి చాలా గొప్పది..అటువంటి మహనీయురాలి విగ్రహన్ని ఈరోజు మన ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఆవిష్కరణ చేసుకోవడం చాలా సంతోషకరం ఆమె యొక్క ఆశయ సాధనకు మనమందరం కృషి చేయాలన్నారు.ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఇందిరా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన అంతగిరి బాలపోచయ్య కి సహకరించిన కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదములు తెలిపారు..అలాగే రేపు మన జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమానికి ఇల్లంతకుంట మండలం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలనీ అన్నారు.

# మానకొండూరు లో ఘనంగా ఇందిరమ్మ జయంతి వేడుకలు.

## మండల అధ్యక్షులు రవీంద్ర చారి.

**(తెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 19)**

కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీంద్ర చారి అధ్యక్షతలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఉక్కు మహిళగా పరిపాలన దక్షితగా,ఇందిరా గాంధీ పాలించారని ప్రపంచంలోనే తనకంటూ ఒక గుర్తింపును తీసుకొచ్చారని వారు కొనియాడారు...ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాళ్ల పెల్లి సంపత్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ మరీ ఓదేలు, వైస్ చైర్మన్ తిరుమలరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంద్ర సురేష్,చలిగంటి సంపత్, కనకం అశోక్, సహదేవ్, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి,మల్లేష్ గౌడ్,బాపురావు,కనకం కుమార్,సంతోష్,మహేందర్ తాజ్,బాకారపు రమేష్,మక్కేర సతీష్, జీడి శ్యాంసుందర్,పాల్గొన్నారు.



# చిగురుమామిడి మండల కేంద్రంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి...

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 19 )**

భారతదేశ మాజీ తొలి మహిళా ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ 107 వ జయంతి కార్యక్రమాన్ని చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు...అందరికీ స్వీటు మిఠాయిలు పంపించేశారు.. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉక్కు మహిళ వీర వనిత గరీబ్ హటావో నినాదంతో పేదరికాన్ని తొలగించి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో పిలుపునిచ్చి అన్ని రంగాల అభ్యున్నతికి కృషి చేశారు అన్నారు. ఇందిరమ్మ ఇప్పటికీ పేదల సంక్షేమ సిద్ధాంతం ఆమెనే స్ఫూర్తిదాయకం బ్యాంకుల జాతీయకరణ భూ సంస్కరణలు తీసుకొచ్చి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారన్నారు... ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్లె రవీందర్ , మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్,మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, పుదరి వేణుగోపాల్ గౌడ్, ఎలగందుల లక్ష్మణ్, వడియాల సుధాకర్ రెడ్డి, శివకుమార్, వంగ కనకయ్య, సంపత్ రెడ్డి,మండల కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, యువజన అధ్యక్షుడు రెడ్డి యాదగిరి,మండల సీనియర్ నాయకులు కవ్వంపల్లి సంజీవ్ , సాంబార్ బాబు,మాజీ సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్, తాజా మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దొబ్బల బిక్షపతి,సీనియర్ నాయకులు కవ్వంపల్లి సంజీవ్, సాంబార్ బాబు, భగవాన్ ప్రసాద్,యువజన నాయకులు జిల్లాల రమేష్, వడియాల సంతోష్ రెడ్డి, ఖాతా తిరుపతి , చారి, కుమార్ ,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.



# కళాభారతి మరమ్మతు పనులు పరిశీలించిన

## కలెక్టర్ పమేలా సత్పతి.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 19**

నగరంలోని కలెక్టరేట్ ఆడిటోరియం ఆధునీకీకరణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు.ఆడిటోరియంలో లైటింగ్, సౌండ్స్ ఏర్పాటు పనులను, వేదికను, పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. ప్రేక్షకుల సీట్ల సంఖ్య, ఏర్పాటు చేయబోయే వివిధ సౌకర్యాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరమ్మతులకు సంబంధించి డివిజనల్ ఇంజనీర్ యాదగిరికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, డివిజనల్ ఇంజనీర్ యాదగిరి పాల్గొన్నారు.



## పులి సంచారం పై గ్రామ ప్రజలు


# అప్రమత్తంగా ఉండాలి

## డీఎఫ్‌వో నీరజ్ కుమార్

**తెలుగు వెలుగు నవంబర్ 19 కొమరం భీం జిల్లా**



పులి సంచారం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎఫ్ వో నీరజ్ కుమార్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు పులి ప్రస్తుతం జోడేఘాట్, కెరమెరి అడవి ప్రాంతాల్లో సంచారిస్తోందని, ఈ పరిసర ప్రాంతాల్లో 15 వరకు గిరిజన గ్రామాలు ఉన్నాయని, వారి అప్రమత్తం చేయడం తో పాటు అటవీ శాఖ ఆధ్వర్యంలో పులి పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.అలాగే పులి అడుగు జాడలతో పులి వెళ్లే ప్రాంతాన్ని ఉట్నూర్ అటవీ శాఖ అధికారులతో కలిసి ట్రాకింగ్ చేస్తున్నామని చెప్పారు. రైతులు ఎవరు అధైర్య పడొద్దని.. పులి దాడిలో ఇప్పటికే రెండు ఆవులు మృతి చెందగా బాధిత రైతులకు నష్టపరిహారం ఇచ్చామని, పులి దాడిలో పశువుల మరణిస్తే వెంటనే స్థానిక అటవీ శాఖ అధికారులు సమాచారం ఇస్తే పరిహారం చెల్లిస్తామని పేర్కొన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు ఒంటరిగా వెళ్లొద్దని,సాయంత్రం తొందరగా పనులు ముగించుకుని ఇంటికి వెళ్లాలని కోరారు.



# కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలనలో ఉద్ధరించిందేమీలేదు.

**అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ దే..**

**ప్రజలకు అండగా ఉంటాం.. ప్రభుత్వ తీరును ఎండ గట్టడానికి ఉద్యమిస్తాం...**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 19**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఉద్ధరించిందేమీ లేదని, ఏదో ఘనకార్యం చేసినట్టు, రాష్ట్రాన్ని ఉద్ధరిస్తున్నట్లు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్దెర ముచ్చట్లు చెప్పుకోవడానికి సిగ్గుండాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. మంగళవారం రోజున కరీంనగర్ లోని బిజెపి జిల్లా శాఖ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టడానికి , ప్రజలకు అండగా నిలవడానికి బిజెపి శ్రేణులందరూ సమాయత్తం కావాలన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు , డిక్లరేషన్లు ఏమయ్యాయని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలని ఏ ఒక్క గ్యారెంటీ ని కూడా పూర్తిస్థాయిలో సక్రమంగా అమలు చేయలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ అని ఘాటుగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఏడాది పాలన తో ఏ ప్రజానీకానికి మేలు జరగలేదని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్కే దక్కుతుందన్నారు. అధికారం కోసం అడ్డగోలుగా ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ రోజుకో నాటకంఆడుతుందన్నారు .మొదట్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపి కేసుల పేరిట రాద్ధాంతం చేసిన కాంగ్రెస్ సర్కార్ ఆ అంశాలను పక్కదారి పట్టించిందన్నారు. ఆ తర్వాత డ్రగ్స్, హైడ్రా లాంటి అంశాలను తెరపైకి తెచ్చిందని, నేడు కులగనన సర్వే పేరిట రాజకీయాలు చేస్తుందన్నారు. ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం పనిచేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేడు ఆ విషయాన్ని



మరిచిందన్నారు. ప్రజా పాలన పేరుతో దరఖాస్తులను స్వీకరించిందే తప్ప ప్రజలకు కాంగ్రెస్ చేసింది ఏమీ లేదన్నారు. , ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ తీరును ఎండ గట్టి, ప్రజలందరికీ న్యాయం జరిగే వరకు బిజెపి తగిన పోరాటాలు చేస్తుందనీ తెలిపారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యురాలు బోడిగ శోభ, మాజీ జిల్లా అధ్యక్షులు భాససత్యనారాయణ రావు, మాజీ మేయర్ డి శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, గుగ్గిల రమేష్ , ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి , బూట్ల రాజేంద్రప్రసాద్, కొరటాల శివరామయ్య, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, రంగు భాస్కరాచారి, గుర్రాలవెంకటరెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, పుప్పాల రఘు , దండు కొమరయ్య, కరివేద మహిపాల్ రెడ్డి , నరసింహ చారి, ఎడమ సత్యనారాయణ రెడ్డి, జానపట్ల స్వామి, శ్రవణ్ , రాజు, ప్రవీణ్ రెడ్డి లతోపాటు జిల్లా, రాష్ట్ర బాధ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్తీక మాసాన్ని పురస్కరించుకుని వరంగల్ భద్రకాళీ మాతను తన మిత్ర బృందంతో కలిసి దర్శించుకున్న

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

వరంగల్ పట్టణంలోని శ్రీ శక్తి స్వరూపిణి అయిన శ్రీ భద్రకాళీ అమ్మవారిని కార్తీక మాసాన్ని పురస్కరించుకొని తన మిత్రబృందంతో కలిసి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు నిర్వహించారు. కార్తీకమాసం అనేది అత్యంత పవిత్ర మాసమని ఇట్టి సందర్భంగా పులి మామిడి రాజు అన్నారు. చంద్రుడు పూర్ణుడై ఏ నక్షత్రంలో ఉంటాడో, ఆ నక్షత్రం పేరు ఆ మాసానికి వస్తుందని, కృత్తికా నక్షత్రంలో చంద్రుడు పూర్ణుడై సంచరించుట వలన ఈ మాసానికి కార్తీక మాసమని, కార్తీక మాసమునకు సమానమైన మాసము, విష్ణుదేవునికంటే సమానమైన దేవుడు, వేదములకు సమానమైన శాస్త్రములు, గంగకంటే పుణ్యప్రథములైన తీర్థములు లేవన్నది పురాణ వచనమని, అందుకే కార్తీక మాసము అత్యంత పవిత్రమైనదని, చాలామంది భక్తులు శివాలయాలకు మరియు పవిత్రమైనటువంటి దేవస్థానాలకు వెళ్లి నియమ నిష్టలతో నది స్నానమాచరించి ప్రాతః కాల సమయంలో కానీ, సంధ్యా దీప సమయంలో కానీ దేవాలయ ఆలయ ప్రాంగణం నందు దీపాలను వెలిగించి ఆ కాంతి వెలుగులలో ఆ భగవంతున్ని ప్రార్థించినట్లయితే తమ యొక్క ఇష్ట కోరికలు నెరవేరుతాయని ఈ సందర్భంగా పులిమామిడి రాజు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మన ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ మరియు చిరకాల మిత్రులు మహేష్ కుమార్ గౌడ్, సతీష్ కుమార్ గౌడ్ మొదలగువారు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కృషి చేస్తాను.

## సర్దార్ రవీందర్ సింగ్ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్.

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 19)**

మంగళవారం సర్దార్ రవీందర్ సింగ్ కరీంనగర్ రూరల్ మండలంలో ఉన్న ప్రభుత్వం పాఠశాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ ఈ నాలుగు జిల్లాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాల కోసం పని చేస్తానని వారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలలు లేవని నేను ఎమ్మెల్సీ గెలిపిస్తే నా నిధులు మొత్తం విధ్య అభివృద్ధికే ఖర్చు చేస్తానని అన్నారు.ఓటు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని సర్దార్ రవీందర్ సింగ్ కోరారు..ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఈ సమాజానికి డాక్టర్లుగా. ఇంజనీర్లుగా. న్యాయవాదులుగా, ప్రభుత్వ ఉద్యోగులుగా రాజకీయ నాయకులుగా సేవలు చేస్తున్నారు అందులో నేను కూడ ఒకటిని నా చదువు అంతా ప్రభుత్వ పాఠశాలలో కాలేజిలోనే జరిగింది...తనకు గత ముప్పై సంవత్సరాల రాజకీయ జీవితంలో ఉన్న అనుభవంతో విధ్యరంగ అభివృద్ధికి కృషి చేయడంతోపాటు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగుల సమస్యలను ప్రస్తావిస్తూ శాసనమండలిలో పట్టభద్రుల గొంతుకనవుతానని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు..ఈ నాలుగు జిల్లాలో ఉన్న పట్టభద్రులు తనను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# ప్రజా ప్రభుత్వం సాంస్కృతిక సారథి కళాయాత్ర.

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 19)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసినటువంటి సంక్షేమ పథకాల పై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పౌర సంబంధాల శాఖ నేతృత్వంలో సాంస్కృతిక సారథి కళాబృందం రైతు రుణమాఫీ, నిరుపేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పంపిణీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ, యువతకు 50వేల ఉద్యోగాల కల్పన, స్వయం సహాయక బృందాల ఏర్పాటు, చేప పిల్లల పంపిణీ మొదలగు బతకాలపై సాంస్కృతిక సారథి కళాకారులచే ఇరుకుల్లా, మొగ్ధంపూర్,బొమ్మకల్ గ్రామాలలో ఆటపాటల ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది కరీంనగర్ జిల్లాలో నవంబర్ 19 నుండి డిసెంబర్ 07 వరకు 19 రోజులపాటు కరీంనగర్ జిల్లాలోని అన్ని గ్రామాలలో కళా ప్రదర్శనల ఉంటాయని టీం లీడర్ దుర్గ మురళి వివరించారు కార్యక్రమంలో సారథి కళాకారులు దుర్గ%శీ%మురళి, ఓల్లలవాణి, పొద్దుపొడుపుశంకర్, పుల్లశ్రావణ్,గొల్లపల్లి శ్రీకాంత్ చారి, కైరితిరుపతిగౌడ్,అర్చన, రాధా,సంధ్య,సోనీపటేల్, ఉదయఅమ్ములు తదితరులు పాల్గొన్నారు.



# రైలు డి కొని గుర్తు తెలియని వ్యక్తి మృతి.

**తెలుగు వెలుగు నవంబర్ 19**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కన్నల రైల్వే గేట్ సమీపంలో మంగళవారం మధ్యాహ్నం గుర్తుతెలియని గూడ్స్ రైలు ఢీకొని గంగారం నగర్ కు చెందిన తిప్పర వేణి శ్రీను 45 అనే వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందారు కన్నాల బస్తీలో ఉండే తన బంధువుల ఇంటికి వెళ్తున్న క్రమంలో రైల్వే లైన్ దాటుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు తెలిపారు మృతుడు శ్రీను కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు స్థానికులు తెలిపారు మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు ఈ మేరకు స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు.




# కెనరా బ్యాంక్ సహకారంతో విద్యార్థినులకు తోడ్పాటు

## -ఎన్ శంకర్, మండల విద్యాధికారి,

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

నూతనంగా ప్రారంభించబడిన కెనరా బ్యాంక్ వారు, కెనరా బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత సదాశివపేట పాఠశాలలో 250 మంది బాలికలకు నోటుబుక్కులు, పెన్నులు(కిట్ ) మరియు పరీక్ష ప్యాడ్ అందించినారు. విద్యార్థులందరికీ జీరో బ్యాలెన్స్ అకౌంట్ ను ఇస్తామని బ్యాంకు మేనేజర్ బిప్లబ్ తెలియజేశారు. విద్యాభివృద్ధికి సహకరించిన బ్యాంక్ యజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందని , సదాశివపేట్ మండల కేంద్రంలో కెనరా బ్యాంక్ ను స్థాపించడం సంతోషకరమని, బ్యాంకు అభివృద్ధికై సహకరిస్తామని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి కెనరా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ అన్ని రకాల లోన్లను, పొదుపు ఖాతాలకు సౌకర్యం ఉంటుందని అసిస్టెంట్ మేనేజర్ రాజారాం తెలిపారు.ప్రత్యేక ఆహ్వానితులుగా లీడ్ బ్యాంకు డివిజనల్ మేనేజర్ గోపాల్ రెడ్డి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పొదుపును అలవాటు చేసుకోవాలని,విద్యార్థినిలకు సుకన్య యోజన పొదుపు పథకం చాలా మంచిదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ హెచ్.ఎం జయసుధ మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.





# ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరి.

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 19)**

ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరి అని, ప్రతి ఒక్కరూ వాటిని వినియోగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా యూనిసెఫ్ ఆధ్వర్యంలో మానకొండూరులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన ఊరంతటికి ప్రమాదకరమని అన్నారు. వీటివల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు సంభవిస్తాయని పేర్కొన్నారు. మూత్రశాలలు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. మరుగుదొడ్డి వినియోగించిన అనంతరం వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం వంటివి తప్పనిసరి అని విద్యార్థులకు తెలిపారు. మరుగుదొడ్ల వినియోగంపై గ్రామస్తులకు అవగాహన కలిగించాలని విద్యార్థులను కోరారు.అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ మరుగుదొడ్లను వినియోగించడమే కాకుండా శుభ్రపరచడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పాఠశాలల్లోని మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ కోఆర్డినేటర్ కిషన్ స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఎంపీడీవో వరలక్ష్మి పాల్గొన్నారు.





# ఝాన్సీ లక్ష్మీబాయి స్మరణలో సాయి భోజన్

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తెలుగు వెలుగు నవంబర్ 19**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి భారత స్వాతంత్ర్య సమరయోధురాలు, వీర మహిళ ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారు అన్నదానం నిర్వహించారు. బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఆర్థిక సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

**వీరత్వం.. స్ఫూర్తిదాయకం..**

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఝాన్సీ లక్ష్మీబాయి చూపిన వీరత్వం మహిళ లోకానికే కాక యావత్ భారతావనికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని భాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి అన్నారు. ఝాన్సీని పరిపాలించిన లక్ష్మీబాయి ఒంటి చేత్తో అద్భుత పరిపాలన అందించారని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి మహనీయుల స్మరణలో అన్నదానం చేయడం ఆనందంగా ఉందని అన్నారు.

**అన్నదానం చేద్దాం రండి**

ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ గార్లు తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు ఈగురపు భాస్కర్, పోతురాజుల తిరుపతి, కాడపాక మహేందర్ ఆరుట్ల మౌనిక, తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.






# ప్రజాపాలన విజయోత్సవాలను జిల్లాలో విజయవంతం చేయాలి :

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి నవంబర్: 19**

ప్రభుత్వం ఈనెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన ప్రజాపాలన విజయోత్సవాలను జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం నుండి సంస్కృతిక కార్యక్రమాల వాహనాన్ని ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీలలో ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న మహిళలకు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి, గృహజ్యోతి, వంట గ్యాస్ రాయితీ, ఉద్యోగాల నియామకాలు, మహిళా శక్తి ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే జిల్లా వ్యాప్తంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు 19 రోజుల పాటు జిల్లాలోని 15 మండల కేంద్రాలు, 57 గ్రామాలు, 2 మున్సిపాలిటీలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసిల్దార్లు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈనెల 23వ తేదీన జిల్లా కేంద్రంలో హైదరాబాద్ నుండి 80 మందితో కూడిన సాంస్కృతిక కళ బృందం ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తునఈ కార్యక్రమాలకు హాజరు కానున్నందున తదనగుణంగా అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి వై.సంపత్ కుమార్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఆటోలు నడుపుకోవాలి:

## కాగజ్‌నగర్ టౌన్ సీఐ పీ. రాజేంద్రప్రసాద్

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 19**

పోలీసులు మీకోసంలో భాగంగా కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు, కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం టౌన్ సీఐ పీ. రాజేంద్రప్రసాద్, టౌన్ ఎస్ఐ ధీకొండ రమేష్ ఆధ్వర్యంలో స్థానిక ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ లను ఉద్దేశించి సీఐ పీ. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన వాళు మాత్రమే నిబంధనలు పాటిస్తూ ఆటోలు నడపాలన్నారు. అలాగే 1) ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలి 2) మద్యం తాగి ఆటో నడపరాదు3) ఆటో పేపర్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి4) ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదు 5) రోడ్లమీద ఆటోలో నిల్ప రాదు.6) ఆటోలో అనుమాన వ్యక్తులు ప్రయాణం చేసిన యెడల పోలీసులకు తెలియజేయాలి7) ఆటోలో అధిక శబ్దంగల మ్యూజిక్ సిస్టం పెట్టరాదు.8) మహిళల ప్రయాణికుల పట్ల వృద్దుల పట్ల గౌరవం చూపెట్టాలి,9) పోలీసు స్టేషను లో ప్రతి ఒక్క ఆటోకు టాప్ నెంబర్ ను ఇస్తారు.



# తాగునీరు, పారిశుధ్యంపై అవగాహన కల్పించాలి.

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 19 )**





తాగునీరు, పారిశుద్ధ్యం పై జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు, ఆసుపత్రి సిబ్బంది, మున్సిపల్ కార్మికులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు."జిల్లా నీరు, పారిశుద్ధ్య మిషన్" మొదటి సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఏది పరిశుభ్రమైన తాగునీరో విద్యార్థులకు తెలియపరిచే విధంగా అన్ని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. తాగునీటిపై ప్రయోగాత్మకంగా నిరూపించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ నీటి పై అవగాహన కల్పించాలని, క్లోరినేషన్ ప్రాధాన్యత వివరించాలని అన్నారు. నీటి పొదుపు, సంరక్షణ చర్యల గురించి వివరించాలని అన్నారు.అన్ని ఇండ్లలోను మరుగుదొడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నివాస స్థలం లేని వారికి కమ్యూనిటీ మరుగుదొడ్లు నిర్మించాలని తెలిపారు. ఆసుపత్రులలో వెలువడే వ్యర్థాలను వేరు చేయడం పట్ల ఆసుపత్రి సిబ్బందికి, మునిసిపల్ కార్మికులకు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమాలపై అమలుపై కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా యూనిసెఫ్ సిబ్బంది ఆర్వో, మిషన్ భగీరథ, భూగర్భ జలాల ప్రాముఖ్యతను తెలిపే ప్రయోగాన్ని చేశారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సమావేశంలో డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ బాలామణి, డిటిడిఓ జనార్ధన్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జిల్లా వైద్యాధికారి వెంకట రమణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజన్ రావు, యూనిసెఫ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కిషన్ స్వామి, జిల్లా కోఆర్డినేటర్లు రమేష్ వేణు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన విజయవంతం చేయాలి..

## రాజన్న ఆలయ సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి..

## కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు...

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 19)**



పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శ్రీకారం.సీఎం సభ విజయవంతం పై నాయకులతో సమావేశం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 20వ తేదీ బుధవారం వేములవాడలో ర పర్యటించనున్నారని, ఈ పర్యటనను ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ప్రజలంతా పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. మంగళవారం వెలిచాల రాజేందర్ రావు వేములవాడలో పర్యటించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడంపై నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ముఖ్యమంత్రి అభివృద్ధి పనులు ప్రారంభించే ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటిసారి ఉమ్మడి జిల్లాలోని వేములవాడలో మొట్టమొదటిసారిగా పర్యటిస్తున్నారని తెలిపారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంఖుస్థాపనలు చేస్తారని తెలిపారు. దక్షిణ కాశీగా పేరుపొందిన వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి, విస్తరణ పనులను ప్రారంభిస్తారని తెలిపారు. 2023-24 బడ్జెట్లో రాజన్న ఆలయానికి 50కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. తాజాగా వేములవాడ ఆలయాభివృద్ధి కోసం 130 కోట్లు మంజూరు చేసిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ గతంలో ఏటా 100 కోట్లు కేటాయిస్తామని మోసం చేసి రంగు రంగుల బ్రోచర్లతో కాలం వెల్లదీ శారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ విస్తరణకు శంఖుస్థాపన చేస్తారని, రాజన్న ఆలయం, పట్టణ అభివృద్ధి సమాంతరంగా ఉంటుందన్నారు. నేతన్నల 30 సంవత్సరాల చిరకాల కోరిక అయిన యారన్ డిపో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని, దీనికి సోమవారం 50 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నెంబర్ 2గా ఉన్న యువరాజు కూడా యారన్ డిపో తేలేక పోయాడని, యారన్ డిపో ఏర్పాటు చేస్తే కొందరు బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా వర్చువల్ గా ఎస్పీ కార్యాలయం ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ముఖ్యమంత్రి పర్యటనకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా ఒక్క నయా పైసా రాజన్న ఆలయానికి ప్రసాద్ స్కీము ద్వారా తీసుకు రాలేకపోయారని ఆరోపించారు. నేతన్నల మెగా కస్టర్ ను వరంగల్ తరలి పోయేలా చేశారని మండిపడ్డారు. స్కీం ఉన్నప్పుడు కూడా యార్న్ డిపో కూడా తేలేదని పేర్కొన్నారు. నేతన్నల చావులకు కారణమైన బీఆర్ఎస్, బిజెపి చెయ్యని పనులను సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపించారని తెలిపారు. బతుకమ్మ చీరల బకాయిలు 200 కోట్లు పెద్ద మనసుతో విడుదల చేశారని చెప్పారు. అలాంటి మనసున్న మారాజు మన వేములవాడకు వస్తున్నందుకు మనందరం మూకుమ్మడిగా స్వాగతం పలకడం ఎంతైనా అవసరం అని పేర్కొన్నారు. నిండు మనసుతో ఆశేష జనావళితో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ను ఘనంగా స్వాగతం పలుకుదామని వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. 2018లో ముంపు గ్రామాల ప్రజలకు ఆశల పల్లకీలో కేసిఆర్ ఆనాడు డబుల్ బెడ్ రూం కింద ఇండ్లు ఇస్తానని మోసం చేశారని మండిపడ్డారు. ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం ముంపు గ్రామాల ప్రజలకు 4400 ఇళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. ఇందుకు దాదాపు 220 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన 11 నెలల్లో ముంపు గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని రాజేందర్ రావు పేర్కొన్నారు.

# స్వార్థ రాజకీయాల కోసం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఫార్మా రంగాన్ని అప్రతిష్టపాలు చేయకండి

## భూమి కోల్పోయే రైతులకు న్యాయం చేయండి.

## జిల్లా టీ-జేఏసీ చైర్మన్, ముకుంద నాగేశ్వర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 తెలుగు వెలుగు :**



ప్రజల నుండి భూసేకరణ విషయంలో లగచర్లలో అధికారులపై దాడి దురదృష్టకరం, బాధాకరం, ప్రభుత్వ నిఘా వ్యవస్థ లోపం సుస్పష్టం, ప్రభుత్వం ప్రజలను ఒప్పించడంలో విఫలం.జిల్లా అధికారులు ఎటువంటి రాజ్యాంగబద్ధ పదవి లేని ముఖ్యమంత్రి సోదరుడికి రాచ మర్యాదలతో స్వాగతాలు అతనితో సమావేశాల ఏర్పాటు, అదే సమయంలో ప్రజలతో ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధుల అడ్డగింతలు, ముందస్తు అరెస్టులు రాజ్యాంగ విరుద్ధం, అప్రజాస్వామికం. ప్రైవేటు వ్యక్తులకు, కంపెనీలకు భూమిని ధారాదత్తం చేయడానికి, అసంబద్ధ అవసరానికి మించి భూసేకరణ రైతుల హక్కులను కాలరాయడమే కాకుండా రైతులను భూమికి దూరం చేసి రోడ్డుపాలు చేయడమే అవుతుంది.ఫార్మా సిటీ పేరుతో గత ప్రభుత్వం సేకరించిన వేల ఎకరాల భూమిని పూర్తిగా ఉపయోగించుకోకుండా, రైతులకు తిరిగి ఇవ్వకుండా అన్ని పాత జిల్లాలలో ఫార్మాసిటీ పేరుతో తిరిగి భూసేకరణ రైతుల పొట్ట కొట్టడమే అవుతుంది.ఒక ఫార్మా కంపెనీ ఏర్పాటుకు 1 నుండి 10 ఎకరాలు మించి భూమి అవసరం లేదు ఇప్పటికే తెలంగాణాలో సుమారు 600 ఫార్మాసుటికల్ కంపెనీలు ఉన్నప్పటికీ, ముచ్చెర్లల్లో సుమారు 14 వేల ఎకరాల సేకరించిన భూమిని పూర్తిస్థాయిలో అవసరమున్న కంపెనీలకి కేటాయించకుండా, మళ్లీ పాత 9 జిల్లాలలో కొత్తగా భూసేకరణ రైతుల పొట్ట కొట్టడమే.ఫార్మా ఉత్పత్తులలో ఎగుమతులలో హైదరాబాదు భారతదేశంలోనే కాకుండా ఆసియా ఖండంలోనే ముందు వరుసలో ఉన్న నేపథ్యంలో ఫార్మాసిటీల పేరుతో భూమి అవసరం లేకున్నా వేల ఎకరాల భూములను సేకరించి ఫార్మారంగం పై రైతులకు, ప్రజలకు చెడు అభిప్రాయం కలిగించడమే కాకుండా శత్రువులుగా చేయడం మంచిదికాదు.హైదరాబాదులో ఫార్మరంగం ప్రభుత్వ ఆధ్వర్యంలో అప్పటి ప్రధాన మంత్రివర్యులు జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభించిన ఐడీపీల్ తో దిన దిన అభివృద్ధి చెంది ప్రస్తుతం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్నది.ఫార్మా ఉత్పత్తులను రెట్టింపు చేయడానికి, పెంచడానికి ఇప్పుడున్న 600 కంపెనీలకు ప్రతి కంపనీకి 5 నుండి 10 ఎకరాల చొప్పున కేటాయించినా కొత్తగా మరొక 400 నుండి 800 కొత్త కంపెనీలకు కేటాయించినా ముచ్చర్ల దగ్గర ఫార్మసిటీ పేరుతో గత ప్రభుత్వం సేకరించిన భూమి సరిపోవడమే కాకుండా ఇంకా మిగులుగా ఉంటుంది.ఫార్మా రంగం వ్యాపార రంగం కాదు సేవా రంగం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే ఇప్పుడు మార్కెట్లో ఉన్న అన్ని రకాల మందులను ప్రభుత్వమే ఏకైక జెనరిక్ పేరుతోనే ఇప్పుడున్న కంపెనీల సహాయంతో తయారు చేసి ఉచితంగా ప్రజలకు పంపిణీ చేస్తే బాగుంటుంది, చాలా మంది ప్రజలపై ఆర్థిక భారం తగ్గుతుంది .ఫార్మారంగంలో నూతన ఉత్పత్తుల తయారీకి, ఎంసీఏ ( న్యూ కెమికల్ ఎన్టిటి) ల ఆవిష్కరణలకు ప్రభుత్వం తెలంగాణ ఫార్మసీ విశ్వవిద్యాలయము ఏర్పాటు చేయడమే కాకుండా అన్ని యూనివర్సిటీల్లో ఫార్మసీ డివిజన్ ఏర్పాటు చేసి పరిశ్రమల రంగానికి ప్రజలకు అనుసంధానం చేసి ప్రభుత్వ ఆధీనంలో ఉండే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నది.తెలంగాణలో ఉన్న అన్ని మెడికల్ కళాశాలకు అనుబందంగా ఫార్మసీ కళాశాలలను, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేసి వైద్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది.కేంద్ర ప్రభుత్వ సహకారంతో హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్లలో ఏర్పాటు అవుతున్న బల్క్ డ్రగ్ పార్కుల లాగానే తెలంగాణలో కూడా బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నాం.రాష్ట్ర అభివృద్ధికి భూములు ఇచ్చే రైతుల ఆర్థిక పరిస్థితి భూములు ఇచ్చాక ప్రస్తుత ఆర్థిక పరిస్థితి కన్నా చాలా మెరుగ్గా ఉండి ఉన్నత స్థితిలో ఉండాలి కానీ భూములిచ్చాక ప్రస్తుత స్థితి కన్నా దిగజారిపోయే స్థితిలో ఉండకూడదు.ఫార్మాసిటీ కోసం ముచ్చర్లలో సేకరించిన భూమిని ప్రభుత్వం పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి ఆలా వినియోగించుకోకపోతే తిరిగి రైతులకు ఇచ్చివేయడం ప్రజాస్వామికం, రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ఉపయోగించుకోవడం అధర్మం, అప్రజాస్వామికం లగచర్లలో ఫార్మసిటీ ఏర్పాటుకు ఇప్పటికే కొన్ని వందల ఎకరాల ప్రభుత్వ భూమి ప్రభుత్వం వద్ద ఉన్నప్పటికీ, ఏ ఒక్క కంపెనీ ఇప్పటివరకు భూకేటాయింపు కొరకు దరఖాస్తు పెట్టకున్నా, ఫార్మసిటీ ఏర్పాటుకు పూర్తిస్థాయి ప్రాజెక్టు రిపోర్ట్ ప్రజల ముందు ఉంచకుండా రైతుల దగ్గర పట్టా భూములు తీసుకోవాలానుకోవడం అప్రజాస్వామికం.ప్రభుత్వం కంపెనీల ఏర్పాటుకు ప్రజల నుండి భూసేకరణ ప్రజలను ఒప్పించి మెప్పించి భాగస్వాములను చేసి తీసుకోవాలి లేనిపక్షంలో కేవలం ప్రభుత్వ భూములలోనే పరిశ్రమల ఏర్పాటు చేయాలి బలవంతపు భూసేకరణ మంచిది కాదు .ప్రభుత్వం భవిష్యత్తులో కరోనా లాంటి భయంకరమైన పరిస్థితులు ఏర్పడినా తట్టుకునే విధంగా ఫార్మసీ పరిశ్రమలతో పాటుగా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను కూడా ఫార్మాసిటీల పేరుతో సేకరిస్తున్న భూములలో ఏర్పాటు చేయడం మంచిది.ప్రజలచే ఎన్నుకోబడి ప్రజల సంక్షేమ, ఆర్థిక, సామాజిక,రాజకీయ అభివృద్ధి కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయాల్సిన ప్రభుత్వాలు అప్రజాస్వామికంగా వ్యవహరించి ప్రజలను ఇబ్బంది పెట్టడం మంచిది కాదు, ప్రజలు కూడా సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగ బద్దంగా వ్యవహరించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

# సిఎం పర్యటనలో దళిత సంఘాల నిరసన

## అదాలత్ వద్ద సంఘాలను అడ్డుకున్న పోలీసులు

**వరంగల్,నవంబర్19తెలుగు వెలుగు:**

వరంగల్ నగరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నిరసన తెలిపేందుకు దళిత సంఘాల నాయకులు పెద్దఎత్తున సిద్ధమయ్యారు. వరంగల్ అదాలత్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. దళిత సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. పలువురు నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్ పర్యటన సందర్భంగా దళిత సంఘాల నాయకులు రోడ్డెక్కారు.

# రెబ్బెన లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 19**

రెబ్బెన: భారతదేశ మొట్ట మొదటి మహిళ ప్రధాన మంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు రెబ్బెన మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ, ఆమె చూపించిన నాయకత్వం, దేశానికి అందించిన సేవల గురించి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర భారతదేశం చరిత్రలో ఆమె పాత్రను కొనియాడుతూ, ఆమె ఆదర్శాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రోజుకో చావుతో తెల్లవారుతోంది..

## రాజ్యహింసతో రాష్ట్రం తల్లడిల్లుతుంది

## ఎక్స్ వేదికగా కేటీఆర్ మండిపాటు

**అమరావతి, నవంబర్ 19 తెలుగు వెలుగు:**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కారణంగా ఆర్థికంగా చితికిపోయి రైతులు, ఆటోడ్రైవర్లతోపాటు వివిధ వర్గాలకు చెందిన వారు నిత్యం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా కవితాత్మంగా, తీవ్రంగా స్పందించారు. రోజుకో చావుతో తెలంగాణ తెల్లారుతోందని, కాంగ్రెసోడి కుట్రలకు బలైపోతున్నదని మండిపడ్డారు. రాజ్యహింసతో రాష్ట్రం నిత్యం తల్లడిల్లుతోందని, గాయాలతో గోడుగోడునా విలపిస్తోందని విమర్శించారు. రైతు రారాజుగా బ్రతికిన తెలంగాణలో అన్నదాతల ఆత్మహత్యలు నిత్యకృత్యమాయెనని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధికి చిరునామాగా మారిన రాష్ట్రంలో జీవనోపాధి కరువై బడుగులు బలిపీఠం ఎక్కవట్టెనని ఆయన వాపోయారు. ఇది ఎవడు చేసిన పాపమని, ముమ్మాటికీ మార్పు తీసుకొచ్చిన శాపమేనని పేర్కొన్నారు.



# ఏ ఒక్క ఇంటిని వదలకుండా సర్వే చేయాలి : శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్,నవంబర్ 19 తెలుగు వెలుగు:**

గ్రామంలో ఉన్న ఏ ఒక్క ఇంటిని వదలకుండా కుటుంబ సభ్యుల వివరాలు, కులం, ఉప కులం తప్పకుండా నమోదు చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా రాంచద్రాపురం గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లతో కలసి సర్వే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నంబర్ లేని ఇండ్లకు, బై నంబర్ వేసి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సమగ్ర కుల గణన, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఖరారు చేసి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.




# 25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

## 24న అఖిలపక్ష పార్టీల భేటీ: కిరన్ రిజిజు

**న్యూఢిల్లీ,నవంబర్19తెలుగు వెలుగు:**

పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 25 నుంచి డిసెంబర్ 20 వరకు సమావేశాలు కొనసాగనున్నాయి. డిసెంబరు 20 వరకు సమావేశాలు జరపాలని నిర్ణయించినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. సమావేశాల్లో భాగంగా 24న అఖిలపక్ష భేటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పార్లమెంట్‌అనెక్స్‌లో ఈ భేటీ ఉంటుంది. పార్లమెంట్ సమావేశాలకు ముందు అఖిలపక్ష భేటీ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సమావేశాల్లో నిర్మాణాత్మక చర్చ ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశాల్లో పలు బిల్లులు, అంశాలపై చర్చిస్తామన్నారు. నిర్మాణాత్మక చర్చ కోసం ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు. నవంబర్ 24న కేంద్రం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంట్ హౌస్ అనెక్స్‌లో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరగనుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు మంగళవారం ప్రకటించారు. పార్లమెంట్ ఉభయసభల్లోని అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లను సభా వ్యవహారాలపై చర్చించేందుకు కేంద్రం సమావేశానికి ఆహ్వానించింది. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించే అవకాశం ఉన్నది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించనున్నట్లు కేంద్రం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అదేవిధంగా రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఈ నెల 26న ప్రత్యేక వేడుకలు జరగనున్నాయి. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ మన రాజ్యాంగాన్ని ఆమోదించిన న్యూఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సభ్యులు సమావేశం కానున్నారు. కాగా ఇదివరకూ నవంబర్ 26ను జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహించేవారు. కానీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని 2015 నుంచి నవంబర్ 26ను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ శీతాకాల సమావేశాల్లో జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు మొదలైనవి సభ ముందుకు రాబోతున్నట్టు తెలిసింది. ఈ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదింపజేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. గురుగావ్ ఎన్నికల ప్రచారంలోనూ ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. మరోవైపు విపక్షాలు జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు-2024ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దీంతో విపక్షాలు, అధికార ఎన్డీయే కూటమి సభ్యుల మధ్య పార్లమెంట్‌లో వాడి వేడి చర్చ సాగే అవకాశం ఉంది.



# ప్లీజ్ నా షాపును కూల్చేయకండి..!

## కంటతడిపెట్టించిన వీడియో

**హైదరాబాద్,నవంబర్ 19 తెలుగు వెలుగు:**

రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. దీంతో సమాన్యులు భయాందోళనలకు గురవుతున్నారు. తాజాగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో హైడ్రా తరహా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కాగా, ఓ సెలూన్ షాప్‌ను కూల్చివేయడంతో బాధితుడి ఆవేదన పలువురిని కంటతడి పెట్టించింది. ప్లీజ్ నా మంగలి షాప్ కూల్చకండి సార్..బతుకు తెరువుపై కొట్టొద్దని వేడుకున్నారు. జేసీబీకి అడ్డంగా పడుకొని నిరసన తెలిపాడు. అయినా అధికారులు షాప్‌ను నేలమట్టం చేశారు. చేతి వృత్తిదారులపై అధికారులు ప్రతాపం చూపిస్తుం డటంతో బాధితులు లబోదిబోమంటున్నారు. మా పొట్ట కొట్టొద్దని వేడుకుంటున్నారు. మరోవైపు కూల్చి వేతలపై అన్ని వర్గాల ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. పెద్దలను వదిలి రోడ్డు పక్కన పని చేసుకునే సామాన్యుల మీదేనా మీ ప్రతాపం అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# రాష్ట్రపతి దృష్టికి లగచర్ల ఘటన

## అపాయింట్‌మెంట్ కోసం బీఆర్ఎస్ నాయకుల ప్రయత్నాలు

**కొడంగల్, నవంబర్ 19 తెలుగు వెలుగు:**

లగచర్ల ఘటనను రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. లగచర్ల ఫార్మా బాధితులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దగ్గరికి తీసుకెళ్లాలని యోచిస్తోంది. ఈ మేరకు ఢిల్లీలోని ఆ పార్టీ నేతలు రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరారు. ఇప్పటికే లగచర్లలో గిరిజన కుటుంబాలపై జరిగిన దాడులు, అక్రమ అరెస్టులపై ఎస్సీ, ఎస్టీ, మహిళ, మానవహక్కుల కమిషన్‌లను కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో లగచర్లలో గిరిజనులపై జరిగిన అణిచివేత తాలూకు సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయ అధికారులు కోరారు. దాంతో బలవంతపు భూ సేకరణ, పోలీసులు చేసిన దుర్మార్గపు దాడులు, లైంగిక దాడి వంటి అంశాలతో కూడిన పత్రాలను బీఆర్ఎస్ నేతలు రాష్ట్రపతి కార్యాలయానికి అందజేసినట్లు సమాచారం. రాష్ట్రపతిని స్వయంగా కలసి తమ గోడు వినిపించాలని, అప్పటిదాకా హస్తినలోనే ఉండాలని గిరిజన మహిళలు నిర్ణయించుకున్న నేపథ్యంలో బాధితులను రాష్ట్రపతి దగ్గరకు తీసుకెళ్లాలని బీఆర్ఎస్ భావిస్తోంది.



# హనుమకొండ జిల్లాలో పర్యటించనున్న సీఎం రేవంత్

**హైదరాబాద్, నవంబర్ 19 తెలుగు వెలుగు:**



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హనుమకొండ జిల్లాలో పర్యటించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన సభకు ఆయన హాజరుకానున్నారు. అలాగే కాళోజీ కళాక్షేత్రం సహా పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో భద్రతను కట్టుదిట్టం చేశారు.భద్రత ఏర్పాటు చేశారు. లగచర్ల సంఘటనతో ముందస్తు చర్యల్లో భాగంగా భారీగా పోలీసులను మోహరించారు. హనుమకొండ బాలసముద్రం కాళోజీ కళాక్షేత్రం, సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం సభా ప్రాంగణం, సీఎం కాన్వాయ్ ప్రయాణించే రూట్లలో పెద్ద ఎత్తున బలగాలను మోహరించారు. రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తున్నారు. అర్ధరాత్రి నుంచే నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ నిర్బంధిస్తున్నారు. గిరిజన నేతలు, విద్యార్థులను అదుపులోకి తీసుకుంటున్నారు. కాగా, బీఆర్ఎస్ నాయకుల అరెస్టులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాపాలన కాదని, ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన అని దుయ్యబట్టారు. ఉద్యమాల గడ్డ వరంగల్ నుంచి ముఖ్యమంత్రి పతనం ప్రారంభమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు నెరవేర్చకుండా విజయోత్సవ సభలు నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. రైతులను మోసం చేసినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఒక్క ఇల్లు ఇవ్వకుండా ఉన్న ఇండ్లు కూలగొట్టినందుకు సంబురాలా అని నిలదీశారు. హామీలు అమలు చేస్తామని మాట తప్పిన సీఎం ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఎస్‌బీఐలో భారీ చోరీ

**వరంగల్, నవంబర్ 19 తెలుగు వెలుగు:**

వరంగల్ జిల్లా ఎస్‌బీఐ బ్యాంకులో సుమారు రూ.10 కోట్ల విలువ చేసే బంగారాన్ని దుండగులు ఎత్తుకెళ్లారు. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సోమవారం రాత్రి భారీ చోరీ జరిగినట్లు తెలిసింది. లాకర్‌లో భద్రపరిచిన బంగారాన్ని దుండగులు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. గ్యాస్ కట్టర్‌తో కిటికీని కట్ చేసి బ్యాంక్ లోపలికి ప్రవేశించిన దొంగలు దాదాపు రూ.10 కోట్ల విలువచేసే బంగారాన్ని అపహరించినట్లు తెలిసింది. అధికారుల ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ రంగంలోకి దింపి విచారణలో వేగం పెంచారు.




# ఇంద్ర గాంధీ జయంతి ఘనంగా నిర్వాహించిన

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడకంచి దర్శన్ గౌడ్

**తెలుగు వెలుగు మెదక్ జిల్లా శివంపేట ప్రతినిధి**

ఈరోజు శివంపేట మండలంలోని చిన్నగొట్టిముట్ల గ్రామం వద్ద ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ మరియు మంతూరి రమేష్ జంగం వెంకటేష్ నరసింహ చారి రామచంద్రరావు కర్రే రాములు స్వామి రాజు నాయక్ మాన్సింగ్ నాయక్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీగురుపీఠంలో ప్రత్యేక పూజలు

## ప్రధాన అర్చకులు వంశీకృష్ణ

**తెలుగు వెలుగు మెదక్ జిల్లా శివంపేట ప్రతినిధి**

మెదక్ జిల్లారాష్ట్రంలోనే ఆధ్యాత్మికతకు మారుపేరుగా వెలుగొందబోతున్న మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో గ్రామానికి చెందిన స్వర్గీయ పెద్దగోని జిన్నారం పెద్దగోని అంజమ్మ - లింగయ్య గౌడ్ పుణ్య దంపతుల కుమారుడు బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు, హైకోర్టు సీనియర్ న్యాయవాది శ్రీగురుపీఠం ట్రస్ట్ పౌండర్ చైర్మన్ ప్రముఖ సంఘ సేవకులు జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్- రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీగురుపిఠంలోని బాలాలయంలో మంగళవారం నేడు దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది . ప్రత్యేక పూజలలో భాగంగా శ్రీగురుపీఠం ప్రధాన అర్చకులు వంశీకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం రోజు స్వామివారికి మహా పూజలు నిర్వహించడం జరిగినది. ఈసందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ నేడు దత్తాత్రేయ స్వామి సాయిబాబా. సుబ్రహ్మణ్యం స్వామి. వెంకటేశ్వర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ఆవు పాలు నెయ్యి తోవిగ్రహాలకు అభిషేకం హారతి నిర్వహించడం జరిగిందని. ప్రతిరోజు పూజా కార్యక్రమంలో ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ప్రధాన అర్చకులు వంశీకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో జిన్నారం సూర్య కుమార్ గౌడ్. కె.సత్యనారాయణ గౌడ్. . బ్రహ్మచారి. భానూరి గోనయ్య గౌడ్.మల్లయ్య గొల్ల అంజయ్య భక్తులు పాల్గొన్నారు.











# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల ఆరోగ్య పెన్నిధి :

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ డివిజన్ వాజ్ పేయ్ నగర్ కు చెందిన ఎస్. హర్షిణి అనే చిన్నారి(11)కి వైద్యచికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 2.00 లక్షల రూపాయల ఎల్‌ఓసి చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అందజేశారు.వివరాల్లోకి వెళితే గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యతో బేబీ ఎస్.హర్షిణి (11) అనే వ్యక్తి బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 2.00 లక్షల రూపాయల చెక్కును మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అనారోగ్యంతో బాధపడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు వరం లాంటిదన్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న అర్హులైన నిరుపేదలు ఈ ముఖ్యమంత్రి సహాయ నిధిని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్,సీనియర్ నాయకులు అంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..



# దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయురాలు ఇందిరాగాంధీ...

## బ్యాంకుల జాతీయకరణ, ఆభరణాల రద్దు ప్రతిష్టాత్మక నిర్ణయం ఇందిరమ్మదే...

## దేశానికి ప్రధానిగా ఎనలేని సేవలు చేసిన ఉక్కు మహిళ స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ...

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

తెలుగు వెలుగు ప్రతినిధి

ఇందిరమ్మ రాజ్యంతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం సూచించారు.భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన మాజీ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరాగాంధీ 107వ జయంతి సందర్భంగా నెక్లెస్ రోడ్ లో ఇందిరాగాంధీ విగ్రహానికి, గాంధీ భవన్ లో ఇందిరాగాంధీ చిత్ర పటానికి టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు టి. కుమార్ రావు, అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం, రఘువీరా రెడ్డి, చరణ్ కౌశిక్ యాదవ్, లింగం యాదవ్, శ్రీకాంత్ యాదవ్ అధికార ప్రతినిధులు, ప్రధాన కార్యదర్శులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రి, 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, మళ్ళీ 1980 లో ప్రధాన మంత్రిగా పనిచేసి ఐరన్ లేడీ అఫ్ ఇండియాగా పిలువబడిన ప్రజా నాయకురాలు శ్రీమతి ఇందిరా గాంధీ అని అన్నారు. “ గరీబీ హటావో “ నినాదంతో నలభై మూడు రోజులపాటు దేశమంతటా పర్యటిస్తూ 300సభలు, 36వేల మైళ్లు పర్యటన చేసి ప్రజల దృష్టిలో గొప్ప నాయకురాలుగా పేరు సంపాదించుకుందన్నారు. పాకిస్తాన్ తో యుద్ధ సమయంలోను, అణు పరీక్షల సమయంలోను, బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దుతో పాటు పలు సంస్కరణల అమలులో ఇందిరాగాంధీ ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని అన్నారు. భారతదేశంలో పంచవర్ష ప్రణాళికలతో దేశాన్నిఅభివృద్ధి చేయాలని తమ తండ్రి ఆంకాక్షమేరకు పేదరిక నిర్మూలన కోసం 20 సూత్రాల పథకాన్నిప్రవేశ పెట్టి ఆర్థిక పరిస్థితి చక్క పెట్టారు. అనేక పథకాల ద్వారా ప్రజా సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించుకుని దేశ ప్రజల కోసం స్వపరిపాలన అందించిన గొప్ప నేత అని అన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ ది నియంత పాలన,

### కాంగ్రెస్ నేతలది రాక్షస ఆనందం...

### ప్రజలు తెరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి,

### నిర్బంధాలతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలేరు,

### వచ్చేది బారాస పాలనే...

### బి ఆర్ ఎస్ వి సీనియర్ నేత యశ్వంత్ కుమార్

తెలుగు వెలుగు ప్రతినిధి



తెలంగాలో సీఎం రేవంత్ రెడ్డి నియంత పాలన కొనసాగిసున్నారంటు బి ఆర్ యస్ వి సీనియర్ నేత యశ్వంత్ కుమార్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ప్రజా పాలన అంటూనే అక్రమ అరెస్టులు నిర్బందలను కొనసాగిసున్నారంటు మండిపడ్డారు. నియాంతృత్వ పోకడలతో ప్రజలను ఇబ్బంధులకు గురి చేసున్నారని ఆగ్రహం వ్యక్త%శీ% చేశారు. ప్రతిపక్ష నేతలను అణిచివేసే ధోరణి మంచిది కాదన్నారు. అక్రమంగా అరెస్ట్ లు చేసేందుకు కుట్రలు పడుతున్నారన్నారనీ అర్ధరాత్రి ఎవరిని ఎలా అరెస్ట్ చేయాలనీ అంటు సీఎం చర్చలు జరుపుతున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనపై దృష్టి పెట్టితే మంచిదన్నారు. ప్రభుత్వాని గాలికి వదిలి, ఎవరిని అరెస్ట్ చేయాలి ఎలా అణిచి వేయాలనే చూస్తూతున్నారనారు. ప్రజలు గెలిపి%శీ%చి%శీ%ది పరిపాలన సరిగా చేయాలనీ మాత్రమేనని సూచించారు. రేవంత్ రెడ్డి తీరుతో పోలీస్ లు సైతం నరకం చూస్తున్నారని ఆదికారుల కూడా తీవ్ర ఇబంధులు పడుతున్నారని సష్టం చేశారు. లగచర్లలో ప్రజలను పోలీసులతో దాడులు చేయిస్తూ అర్ధరాత్రులు కరెంట్ కట్ చేసి ఆడ వాళ్ళు పై ఆగాయిత్యలకు పాల్పడేలా పోత్రహీచడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజలు రేవంత్ రెడ్డి ని తరిమి తరిమి కోటే రోజులు దగ్గరే ఉన్నాయానారు. రానుంది బారస పార్టీ పాలనే అంటూ యశ్వంత్ కుమార్ ధీమా వక్తం చేశారు.

# ప్రార్థన చేసే పెదవుల కన్న.. సహాయం చేసే చేతులు మిన్న:

### ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ రెడ్డి..

తెలుగు వెలుగు ప్రతినిధి

ప్రార్థన చేసే పెదవుల కన్నా - సహాయం చేసే చేతులు మిన్న అని జగద్గిరి నగర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ రెడ్డి అన్నారు.మంగళవారం హెల్పింగ్ హార్ట్ సొసైటీ ఆధ్వర్యంలో జగద్గిరి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న(ఒంటరి,పేద విద్యార్థులు(తల్లి/తండ్రుల) లేని 23 మందికి (పదో తరగతి విద్యార్థుల)పరీక్ష రుసుమును (సాయి సంజీవని మెడికల్ షాప్)అధినేత వై.శ్రీనివాస్ హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రధానోపాధ్యాయులు చంద్రబోస్ రెడ్డికి పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో చెక్కును అందజేశారు.ఇటువంటి సేవా కార్యక్రమాలు పేదప్రజలకు,విద్యార్థులకు వృద్ధులకు,వికలాంగులకు గత ఎనిమిది సంవత్సరాలుగా నిరంతరంగా కొనసాగిస్తున్న హెల్పిగా హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తుటే విజయ్ కుమార్ ను,దాత వై.శ్రీనివాస్ లను అభినందించారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ దాతలు ముందుకు వస్తే మరెన్నో సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో విస్తృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్,డివిజన్ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రాయి విఘ్నేష్,నాయకులు సయ్యద్ సాజిద్,రత్నం ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు..




### ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేసిన ఘనత ఆమెదే,


### పేదరిక నిర్మూలన చేసిన నాయకురాలు ఇందిరా గాంధీ...

### కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్

తెలుగు వెలుగు ప్రతినిధి

కూకట్పల్లి

దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయురాలు దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. మంగళవారం దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఆసియాలో అతిపెద్ద కానుక పేరుందిన కే.పి.హెచ్.బి. కాలనీ లోని మలేషియన్ టౌన్షిప్ చౌరస్తాలో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ఘనత మాజీ ప్రధానమంత్రి భారతరత్న ఇందిరాగాంధీదే అన్నారు. దేశంలో మరే ప్రధాని చేపట్టని విధంగా ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయ కరణ, రాజభరణాల రద్దు ఇలాంటి పథకాలతో పాటు గరీబి హటావో పేరుతో నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ ని ఈ తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ సూచించారు. ఆదర్శంగా పరిపాలించిన తీరుతో పాటు దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళ నాయకురాళ్లకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఏఎంసీ మెంబర్ ఫణీంద్ర కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు, మేకలు మైకల్, లక్ష్మీనారాయణ, పొడుగు అప్పారావు, రంగస్వామి, డివిజన్ అధ్యక్షురాలు పొన్నం రజిత, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రేష్మ,గిరి నాయుడు,శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, బాబురావు, నితీష్ గౌడ్, మరియు మహిళా నాయకురాలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు వివిధ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆల్విన్ కాలనీ శ్రీ భ్రమరాంబిక ఆలయ 15వ వార్షికోత్సవ వేడుకలు...

తెలుగు వెలుగు ప్రతినిధి

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లోని అల్విన్ కాలనీ ఫేస్2 లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి దేవస్థానం 15వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆలయాన్ని సందర్శించి, ఆలయ కమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, లింగయ్య, గోపాల్ రెడ్డి, సాయి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# వివేకానంద నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిరోజు స్వాములకు మాల ధారణ, మహా పడిపూజ భజన కార్యక్రమాలు...


### అయ్యప్ప స్వాములకు మధ్యాహ్నం బిక్షతోపాటు

### సాయంత్రం భజన అల్పాహారం ఏర్పాటు...

తెలుగు వెలుగు ప్రతినిధి

కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ లో కొలువుతీరి ఉన్న శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిరోజు శరణు ఘోష శబ్దాల మధ్య అయ్యప్ప మాలధారణ కార్యక్రమం కొనసాగుతోంది. అలాగే అయ్యప్ప స్వాముల కోసం మధ్యాహ్నం భిక్షతోపాటు సాయంత్రం ప్రత్యేక పూజ కార్యక్రమాలు భజన అనంతరం అల్పాహార కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయ నిర్వాహకులు దర్శన్ రావు నేతృత్వంలో ఈ నెల 16వ తేదీ నుండి ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం బిక్ష సాయంత్రం అల్పాహార కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి, కేపీహెచ్బీ కాలనీ, జగద్గిరిగుట్ట, మూసాపేట్ తదితర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు హాజరవుతూ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొంటుండడం విశేషం. ఆలయ ప్రధాన అర్చకులు యోగిశర్మ ఆధ్వర్యంలో ప్రతిరోజు కార్తీక మాసం సందర్భంగా స్వాములకు మాలధారణ కార్యక్రమం కొనసాగుతోంది. ప్రతిరోజు ఉదయం 4 గంటల నుండి స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. ఉదయం నుండి అయ్యప్ప నామస్మరణతో శరణు ఘోషతో ఆలయ ప్రాంగణమంతా అయ్యప్ప స్వాములతో నిండుగా కనిపించడం విశేషం. అంతేకాకుండా ప్రతిరోజు శబరిమలకు వెళ్లే స్వాములు ఆలయ ప్రాంగణంలో యోగిశర్మ ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని స్వాములను శబరిమలకు బయలుదేరి వెళ్తున్నారు. శ్రీశ్రీశ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ సన్నిధిలో పెద్ద ఎత్తున మహా పడిపూజ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అయ్యప్ప స్వాములు 18 కలశాలతో కూడిన మహా పడిపూజ కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున ఇక్కడి ఆలయంలో జరుపుకోవడం విశేషం. మాల ధారణ చేసుకొని అయ్యప్ప ఆలయానికి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు దర్శన్ రావు తెలియజేశారు. డిసెంబర్ 31 తేదీ వరకు ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలియజేశారు.





# ఆల్విన్ కాలనీలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు...

### ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన

### కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...

తెలుగు వెలుగు ప్రతినిధి

దివంగత భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ.లో గల ఇందిరా గాంధీ విగ్రహానికి స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో ధీటుగా భారతదేశాన్ని నిలబెట్టడంలో ఇందిరాగాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఇందిరాగాంధీ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, జిల్లా గణేష్, అనిల్ రెడ్డి, శివరాజ్ గౌడ్, బోయాకిషన్, జి.రవి, మరేళ్ల శ్రీనివాస్, బి.వెంకటేష్, నరసింగరావు, గుడ్ల శ్రీనివాస్, యాదగిరి, సంగమేష్, అగ్రవాసు, మహేష్, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, రవీందర్, ఎం.శ్రీనివాస్, శ్రీదేవి, ఇంతియాజ్, నాగార్జున, ప్రసాద్, శివ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

తెలుగు వెలుగు ప్రతినిధి

హెచ్ఎంటి విద్యుత్ సబ్ స్టేషన్11/33 కెవి.లో ఫీడర్ల మరమ్మతుల(షట్ డౌన్) కారణంగా బుధవారం చింతల్ ఏరియా,ద్వారకానగర్, అయ్యప్ప స్వామి ఆలయం వీధి,చింతల్ మెయిన్ రోడ్,గణేష్ నగర్,మాణిక్య నగర్ తదితర ప్రాంతాలతో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అంతరాయం ఉంటుందని,దీంతో పాటు,చింతల్ శ్రీ సాయి కాలనీలోని ఫీడర్ల మరమ్మతుల కారణంగా శ్రీ సాయి కాలనీ,పట్వారి ఎంక్లేవ్, నందనగర్,వెంకట్రామిరెడ్డి నగర్,గాంధీనగర్,సిలారు గూడెం,మారుతినగర్ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ.సిహెచ్.రాములు మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు..

# ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం:

### ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్..

తెలుగు వెలుగు ప్రతినిధి

దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఈ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ అన్నారు.మంగళవారం ఇందిరాగాంధీ జయంతి వేడుకలు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట చౌరస్తాలోని ఆమె విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ లౌకిక ప్రజాస్వామ్యాన్ని రక్తం చిందించి కాపాడిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ అని అన్నారు.భారతదేశంలో అనేక భూసంస్కరణలు తీసుకొచ్చి ప్రతి పేదవానికి ఎస్టీ,ఎస్సీ,బీసీ,మైనార్టీలకు భూములు పంచి,బ్యాంకులను జాతీయం చేసి దేశంలో నివసిస్తున్న ప్రజలకు “రోటీ కపడా ఔర్ మఖాన్” అందరికి అందాలని పేదలందరికీ పంచిన మహనీయురాలు అని కొనియాడారు.భారతదేశంలో ఆహార కొరత ఉండవద్దని వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేసి పుష్కలంగా ఆహారాన్ని అందించిందన్నారు.భారతదేశం శాంతిని కోరే దేశంగా ఐక్యరాజ్య సమితిలో వాణి వినిపించి దేశాన్ని ప్రపంచ దేశాల్లోనే మనశాంతి దేశంగా అగ్రభాగాన నిరిపేందుకు ఆమె కృషి చేశారన్నారు.సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఇందిరాగాంధీ పేరు నిలిచి ఉంటుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడి పేదలకు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి,కుత్బుల్లాపూర్ అధ్యక్షులు ఎం.జనార్ధన్,నాయకులు అర్ర నవీన్ గౌడ్,భవననిర్మాణ కార్మికులు యాదగిరి,శ్రీను బాబు,తదితరులు పాల్గొన్నారు..



# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం...

## అధికారం చేపట్టాక తెలంగాణలో అభివృద్ధి వట్టి మాటే... ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం విడ్డూరం... కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ధ్వజం...

**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి**

అధికార ప్రభుత్వం ఏమి సాధించామని ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమి నెరవేర్చారని ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ఆల్విన్ కాలనీ డివిజన్లో సీనియర్ నాయకులు ఎర్రవల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబిపుర్ రాజు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవర కృష్ణారావు మాట్లాడుతూ రాజకీయ నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ఈ నియోజకవర్గం నుండి మొదలైందని కౌన్సిలర్ గా గెలుపొంది వైస్ చైర్మన్ గా ఎన్నో అభివృధి పనులు చేసానని గుర్తుచేశారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హాయంలోనే హైదరాబాద్ మహానగరం అభివృద్ధి చెందిందని దానికి నిదర్శనం హైదరాబాదులో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ అన్ని నియోజకవర్గాల్లో విజయం సాధించడమే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా కెసిఆర్ను బిఆర్ఎస్ పార్టీని తిట్టడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. చరిత్రలో కేసీఆర్ను తిట్టిన ఎవరు కూడా బాగుపడలేదని రాబోయే రోజుల్లో కూడా ప్రభుత్వానికి పార్టీకి అదేగతి పడుతుందని అన్నారు. శేర్లింగంపల్లి లో కొంతమంది నాయకులు మాత్రమే కాంగ్రెస్ పార్టీలో చేరారు తప్ప కార్యకర్తలందరూ బిఆర్ఎస్ పార్టీ లోనే ఉన్నారని అన్నారు. కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి ఆపద వచ్చినా తాను అండగా ఉంటామని ఎమ్మెల్యే మాధవరం హామీ ఇచ్చారు.శంభిపూరి రాజు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 100 శాతం విజయాలు సాధించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవ సభ కాదు సంవత్సరికం జరుపుకుంటున్నారని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఎద్దేవ చేశారు. ఏం సాధించారని ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నారని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు నాయకునికి మంచి రోజులు వస్తాయని, పార్టీ కోసం పనిచేసిన నాయకులను ఖచ్చితం న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి రంగారావు, జూపల్లి సత్యనారాయణ, కే.జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు,సంతోష్ రావు, రాములు గౌడ్, కర్ణాటక రాజు, సమాద్,ఖాజా,జగదీష్,సాయి గౌడ్, మనీష్ గౌడ్, మహేష్, నాగేశ్వరరావు, మాచర్ల భద్రయ్య, ఏడుపాయల శ్రీను, శంకర్, లక్ష్మణ్, అడ్వకేట్ శ్రీనివాస్, రామస్వామి , పాండు తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేల సమావేశం :

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పెట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సమావేశంలో రానున్న డిసెంబర్ 3వ తేదీన ఉదయం 11 గంటలకు గండి మైసమ్మ లోని మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రానున్న నేపథ్యంలో మేడ్చల్ జిల్లాకు చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేలు సమావేశం అయ్యారు.ఈ సమావేశంలో వారు జిల్లా పార్టీ కార్యాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా నలు మూలల నుండి పార్టీ ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు,మహిళా విభాగం నాయకురాళ్లు-సభ్యులు,యువజన విభాగం నాయకులు-సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు-సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు,మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు..



# ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి :

## కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**




ఆర్టీసీ కార్మిక సంఘాలపై వెంటనే ఆంక్షలు ఎత్తివేయాలి,తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో జీడిమెట్ల బస్ డిపో ముందు ధర్నా చేశారు.సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నిర్వహించిన బస్ డిపోల ముందు ధర్నాలలో భాగంగా జీడిమెట్ల బస్ డిపో ముందు ఉదయం 9 గంటలకు ధర్నా నిర్వహించడం జరిగినది.ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలు కానీ లక్ష్మణ్,సిఐటియు మండల నాయకులు ఈ దేవదానం పాల్గొని మాట్లాడుతూ 2019 డిసెంబర్ నెల నుండి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని,తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని ఆర్టీసీ కార్మికులపై డిపో మేనేజర్ల నియంతృత్వ వైఖరి మార్చుకోవాలని,ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్చిన్నం చేయడానికి అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల ఉద్యమంపై ఉక్కు పాదం మోపి కార్మికుల నుండి ప్రశ్న రాకుండా చేయడం ద్వారా ఆర్టీసీని తమ ఇష్టారాజ్యంగా నడుపుకోవడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందని అన్నారు.ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న అధికారులు డిపో మేనేజర్ నుండి ఆపై అధికారి వరకు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.పని గంటలు,పని వేళలు,పని భారాలు విపరీతంగా పెంచారని అన్నారు.వారంలో ఆరు రోజులపాటు సింగిల్ క్రూ డ్యూటీలు చేస్తున్నారని అన్నారు.సిబ్బంది సరిపోను లేరని ఆఫ్ కౌన్సిల్ డబుల్ డ్యూటీ చేయాలని ఒత్తిడి చేయడమే కాక డ్యూటీ అయిపోయిన తర్వాత కూడా మరో ట్రిప్పు వేయాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు.మహిళలను కూడా మినహాయించడం లేదు పెరిగిన పని భారం మూలంగా మహిళలను కూడా అర్ధరాత్రి వరకు డ్యూటీలు చేయిస్తున్నారు.కొంత మంది కార్మికులు డబల్ డ్యూటీలు చేయడం లేదని నెలకి నాలుగు డబల్ డ్యూటీలు ఖచ్చితంగా చేయాలని అలా చేయని పక్షంలో వారికి సెలవు ఇవ్వమని వారిపై చర్యలు తీసుకుంటామని పర్మనెంట్ డ్యూటీ చార్టుల్లో మార్పులు చేస్తామని ఒక డిపో మేనేజర్ బహిరంగ నోటీసు బోర్డులు వేశారు.ఇదే తరహాలో అనేక మంది డిపో మేనేజర్లు వ్యవహరిస్తున్నారు.అత్యవసరమైన పరిస్థితుల్లో కూడా ఒక్కరోజు సెలవు పొందడం గగనంగా ఉంది.దీనికి ప్రధాన కారణం సిబ్బంది కొరత అవసరమైన సిబ్బందిని రిక్రూట్ చేయకుండా కార్మికులను వేధించడం సరైనది కాదు.తక్షణమే ఇటువంటి వేధింపులు ఆపాలని సిఐటియు డిమాండ్ చేస్తుంది.రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆర్టీసీలో యూనియన్ కార్యకలాపాలకు అనుమతిస్తామని కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు హామీ ఇచ్చింది.అధికారంలోకి వచ్చి 11 నెలలు పూర్తయిన ఇంత వరకు ఆ హామీని అమలు చేయలేదు.పైగా వెల్ఫేర్ కమిటీలను కొత్త వారితో నియమించాలని ఆర్టీసీని ఆదేశించడం ద్వారా ఆర్టీసీ కార్మికుల ఉద్యమంపై ఆంక్షలు ఎత్తివేసే ఉద్దేశం తమకు లేదని చెప్పకనే చెప్పింది.11 నెలలు గడిచిన రవాణా మంత్రి గాని,ఆర్టీసీ యాజమాన్యం కానీ కార్మిక సంఘాలతో ఒక్కసారి కూడా సమావేశం నిర్వహించలేదు.2017 వేతన పెంపుదల కూడా ఏకపక్షంగానే ప్రకటన చేసి ఏరియర్స్,రిటైర్మెంట్ సమయంలో చెల్లిస్తామని ప్రకటించి అన్యాయం చేశారు.పార్టీ ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాల అనుభవాలను అభిప్రాయాలను తీసుకోవడం లేదు.కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడం అనేది పాలకుల బిక్ష కాదు.దశాబ్ద కాలం పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కు ఈ ట్రేడ్ యూనియన్ యాక్ట్ 1926 రాజ్యాంగం పైన ప్రమాణం చేసిన పాలకులు ఆ రాజ్యాంగం కల్పించిన ప్రజాతంత్ర హక్కులను కాలరాయడం యూనియన్ కార్యకలాపాలపై ఆంక్షలు విధించడం కార్మికుల గొంతు నొక్కడం అత్యంత దుర్మార్గం అయింది.ఈ వైఖరితో ఉన్న పాలకులు రాష్ట్ర ప్రజల ప్రజాతంత్ర హక్కులను కూడా హరించే ప్రమాదం ఉంది.అందుకే ఆర్టీసీ కార్మికులకు రాష్ట్ర కార్మిక వర్గం ప్రజానీకం యావత్తు అండగా ఉండాలని సిఐటియు పిలుపునిస్తున్నది.ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు నాయకులు రావుల స్వాతి, శీను, మల్లారెడ్డి, భాషా, ఆంజనేయులు,యాదవరెడ్డి,తిమ్మప్ప,వీరేష,దుర్గానాయక్,మల్లారెడ్డి,నర్సింలు తదితరులు పాల్గొన్నారు..

## మంజీరా నీటి సరఫరా సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కి వినతి..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద గాజుల రామారం డివిజన్ లాల్ సాహెబ్ గూడ ఫేజ్ -2,కైసర్ నగర్ వాసులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి కాలనీలో నెలకొని ఉన్న మంజీరా నీటి సమస్యపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజల మంచి నీటి కష్టాలను తీర్చేందుకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజీరా నీటి పైప్ లైన్ ను వేయించగా ఎన్నికల కోడ్ తో మంజీరా నీటి మెయిన్ లైన్ కు కాలనీ కి వచ్చే కనెక్షన్ ను కలపకపోవడంతో మంజీరా నీటి సరఫరా లేక నేటికీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఫోన్ ద్వారా జలమండలి అధికారులతో మాట్లాడుతూ కాలనీలలో లక్షల రూపాయలను వెచ్చించి చేపట్టిన మంజీరా నీటి పైప్లైన్ ను వెంటనే మెయిన్ లైన్ కు కలిపి ప్రజలు ఎదుర్కొంటున్న మంజీరా నీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు అజయ్ గుప్తా,సీనియర్ నాయకులు సాయిబాబా,రసూల్ బాయ్,సురేష్,ఉషన్ బీ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..



## శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భరత్ సింహారెడ్డి..

**తెలుగు వెలుగు ప్రతినిధి**


కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ (ఈస్ట్) లో గుండా ఈశ్వర్ రాజ్ నిర్వహించిన మహాపడి పూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి,రాఘవేంద్ర కాలనీ లో దిడ్డి అభిషేక్(కన్నె స్వామి) నిర్వహించిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి,మహేష్,చక్రి,అమర్నాథ్ రెడ్డి,శ్రీకాంత్,సందీప్ గౌడ్,మహేష్ గౌడ్,రోహిత్,ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు..



## పారిశ్రామిక వాడలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**తెలుగు వెలుగు ప్రతినిధి (కుత్బుల్లాపూర్):**

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద దూలపల్లి పారిశ్రామిక వాడకు చెందిన దూలపల్లి ఇండస్ట్రియల్ వెల్ఫేర్ అసోసియేషన్ (దివ) సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి జీడిమెట్ల - దూలపల్లి పారిశ్రామికవాడ ప్రధాన రోడ్డు నిర్మాణంతో పాటు అప్రోచ్ రోడ్లను నిర్మించాలని,అదేవిధంగా ఇండస్ట్రియల్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణం,మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడిమెట్ల పారిశ్రామిక వాడ తర్వాత అతి పెద్దదైన దూలపల్లి పారిశ్రామికవాడకు నిత్యం వేలాది వాహనాలు పరిశ్రమల్లో తయారుచేసిన ఉత్పత్తులను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ ప్రభుత్వానికి ఎంతో ఆదాయాన్ని సమకూర్చి పెడుతున్నా ప్రస్తుత ప్రభుత్వం మాత్రం పారిశ్రామిక వాడల అభివృద్ధిని విస్మరించిందని,ఇప్పటికైనా ప్రభుత్వాలు జీడిమెట్ల - దూలపల్లి ప్రధాన రహదారిని అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక వసతులు కల్పించినట్లయితే పారిశ్రామికవేత్తలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు ఈ ప్రాంతం గుండా దూలపల్లి,కొంపల్లి ప్రాంతాలకు రాకపోకలు సాగించే వారికి సైతం ఉపయోగకరంగా ఉంటుంది.అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పరిశ్రమలను ప్రభుత్వాలు కేవలం పరిశ్రమల మాదిరిగా చూడకుండా నిరుద్యోగులకు ఉపాధి కల్పించే కల్పతరువుగా,ప్రభుత్వాలకు ఆదాయాన్ని సమకూర్చే ఇంధనంగా భావించి పారిశ్రామిక వాడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు



## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి :

**తెలుగు వెలుగు ప్రతినిధి (కుత్బుల్లాపూర్):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ యూత్ మెంబెర్ వంశీ,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ దిరిశెల నాగరాజు ల పుట్టినరోజు సందర్భంగా శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి,ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..





## ఘనంగా ఇందిరా గాంధీ జయంతిని నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

భారతదేశ మొదటి మహిళా ప్రధాన మంత్రి,ఉక్కు మహిళా,భారత రత్న,శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ లోని తన నివాసంలో ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాలతో నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సి.హెచ్ బుచ్చిరెడ్డి,ఐ.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి జి.ఐలయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్స్ బొబ్బరంగారావు,ఆరిఫ్,జి.వరమ్మ,కాంగ్రెస్ నాయకులు మోతే శ్రీనివాస్,చౌడ శ్రీనివాస్,నాగిళ్ల శ్రీనివాస్,బండి శ్రీనివాస్ గౌడ్,చాంద్ పాషా,రమేష్ మంజూల్కర్,విజయ్ గుప్తా,కృష్ణ యాదవ్,గుమస్త మధుసూదన్,గౌరిశెట్టి శివ, షాకీర్,లాల్ మహమ్మద్,శంకర్,తోకల శ్రీను,మల్లం శ్రీను,జనార్ధన్,మోహన్ రావు,మక్బుల్ బాయ్, మురళి, వీరబాబు, అరుణ్, రఘురెడ్డి, ఆంజనేయులు ముదిరాజ్,గుబ్బల రమణ, సుబ్రహ్మణ్యం,బలరాం, పాటిల్,ప్రేమ్,రంగనాథ్,నాగేష్ తదితరులు పాల్గొన్నారు..



# ఇందిరకు ఘనంగా నివాళి

## నివాళి అర్పించిన రాహుల్, ఖర్గే

**న్యూఢిల్లీ,నవంబర్19తెలుగు వెలుగు:**

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నివాళులర్పించారు. ఢిల్లీలోని శక్తి స్థల్‌లో ఉన్న ఇందిరా గాంధీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం జరిగిన సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. సందర్భంగా రాహుల్ తన నానమ్మతో ఉన్న అపురూప ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. తన గ్రాండ్‌మా ధైర్యం, ప్రేమ రెండింటికీ ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. ఆమె నుంచి ఎన్నో నేర్చుకున్నట్లు తెలిపారు. ఆమెతో ఉన్న జ్ఞాపకాలే తన బలం అని.. ఎల్లప్పుడూ అవే తనకు మార్గం చూపుతాయంటూ రాహుల్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.కాంగ్రెస్ నేత, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ.. నివాళులర్పించారు. దేశ్యాప్తంగా దివంగత ప్రధాని ఇందిరకునివాళి అర్పించారు. భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, కమలా నెహ్రూ దంపతులకు 1917, నవంబర్ 19న ఇందిరాగాంధీ జన్మించారు. 1960లో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలిగా ఎంపికయ్యారు. 1964 నుంచి 1966 వరకు సమాచార, ప్రసారశాఖ మంత్రిగా పని చేశారు. తండ్రి మరణం తర్వాత 1966 జనవరి నుంచి 1977 మార్చి వరకు భారత ప్రధానిగా కొనసాగారు. ఇందిరాగాంధీ దేశానికి మొదటి మహిళా ప్రధాని కావడం విశేషం. 1984 అక్టోబర్ 31న ఇందిరాగాంధీని ఆమె బాడీ గార్డులే కాల్చి చంపారు.



# ఇంటిలిజెన్స్ చీఫ్‌గా తులసీ గబ్బార్డ్

## పాక్ ఉగ్రవాదంపై గట్టి చర్యలకు ఛాన్స్

**న్యూఢిల్లీ,నవంబర్19తెలుగు వెలుగు:**



త్వరలో అమెరికాలో ఏర్పాటు కాబోయే ట్రంప్ ప్రభుత్వంలో ఓ మహిళ నియామకం పాకిస్థాన్‌ను భయపెడుతుంటే.. భారత్‌ను సంతోషపెడుతోంది. ఆమే తులసీ గబ్బార్డ్. నూతన కార్యవర్గంలో అగ్రరాజ్య నేషనల్ ఇంటెలిజెన్స్ అధిపతి. ఆమె ఉగ్రవాద చర్యలకు పూర్తిగా వ్యతిరేకం. పాక్ అనుసరిస్తున్న ఉగ్రవాద చర్యలను ఎప్పుడూ ఖండిస్తూ వచ్చారు. ఒక హిందువు ఈ పదవిని అధిష్ఠించడం ఇదే తొలిసారి. ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించరని ఆమె గత ప్రకటనలు చూస్తే ఇట్టే అర్థమవుతుంది. తులసి భారత మూలాలున్న మహిళనాకాదు..! పూర్తిగా అమెరికా జాతీయురాలు..! అమెరికాలోని మొత్తం 18 నిఘా సంస్థలు డీఎన్ఐ హోదాలో తులసి పర్యవేక్షణలో పనిచేస్తాయి. ప్రపంచంలో ఏ మారుమూల ఏం జరిగినా.. ఇవి సమాచారాన్ని క్షణంలో సేకరిస్తాయి. చివరికి సీఐఏ అధిపతి కూడా ఆమెకు రిపోర్టు చేస్తారు. నిఘా సమాచారాన్ని క్రోడీకరించి రోజువారీ కీలక సమాచారాన్ని అధ్యక్షుడికి ఆమె వెల్లడిస్తారు. 9/11 దాడుల తర్వాత ఏర్పడిన కమిషన్ సూచనల మేరకు ఏర్పాటు చేసిన అత్యంత కీలక పదవి ఇది. అమెరికా కాంగ్రెస్‌లో రిపబ్లికన్లకు మెజార్టీ ఉండటంతో తులసి నియామకానికి తేలిగ్గా ఆమోదముద్ర పడుతుంది. తులసి భారత్‌ను అమితంగా ఇష్టపడతారు. ఆమె మూలాలు ఇక్కడ ఉన్నాయని చాలా మంది భావించేంతగా అభిమానిస్తారు. అయితే.. 2012లో తాను భారతీయురాలిని కాదని ఆమె స్వయంగా వివరణ ఇవ్వాల్సి వచ్చింది. జమ్మూకశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదాన్ని తులసి పలు సందర్భాల్లో బహిరంగంగానే తప్పుపట్టారు. పుల్వామా దాడి వేళ సంతాపం తెలిపారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. టెర్రరిస్టులకు ఆశ్రయం ఇవ్వడం పాక్ మానుకోవాలని హెచ్చరించారు.


# చరిత్రను వక్రీకరిస్తూ చిత్రనిర్మాణాలు

## కంగనా రనౌత్ ఎమర్జెన్సీ చిత్రంపై భట్టి ఆక్షేపణ

## ఇందిరాగాంధీపై తప్పడు ప్రచారాలు తగవని హెచ్చరిక

**హైదరాబాద్,నవంబర్19తెలుగు వెలుగు:**

మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. దేశాన్ని విభజించి లబ్ది పొందాలని చూస్తున్న వారు ఇందిరా గాంధీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమర్జెన్సీ సినిమా ద్వారా నటి కంగనా రౌత్ అదే చేశారని మండిపడ్డారు. సినిమాలో నటిస్తున్న కంగనా రనౌత్‌పై తీవ్ర విమర్శలు చేశారు. 2025 జనవరిలో ఎమర్జెన్సీ సినిమా విడుదల కానుంది. దేశ చరిత్రపై అవగాహన లేని వారు కావాలని సినిమాలు చేస్తున్నారని కంగనా రనౌత్‌ను భట్టి విక్రమార్క హెచ్చరించారు. మంగళవారం గాంధీ భవన్‌లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతిని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి మల్లు భట్టి విక్రమార్క నివాళి అర్పించారు. అనంతరం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ...ఇందిరా గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ శ్రేణులే కాదు. అందరు ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. సమసమాజ స్థాపన కోసం 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాలు ఆమె తీసుకుందని ఉద్ఘాటించారు. దేశాన్ని గొప్ప అగ్రగామిగా నిలబెట్టేందుకు చాలా నిర్ణయాలు తీసుకున్నారని ప్రశంసించారు. అనేక వర్గాలను ఒకే తాటిపై నడిపిన ఘనత ఇందిరా గాంధీది అని కొనియాడారు. దేశ సుస్థిరత కోసం ప్రాణాలు సైతం ఫణంగా పెట్టిన ఘనత ఉక్కు మహిళ ఇందిరా గాంధీది అని గుర్తుచేశారు. ఇందిరా గాంధీ ఈ దేశంలో పుట్టడం మనకు గర్వకారణమని అన్నారు. ఇందిరా నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చాలా సంస్కరణలు తీసుకు వచ్చిందని గుర్తుచేశారు. ఆమె స్ఫూర్తితో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకోని వస్తామని ఉద్ఘాటించారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సూచనతో కులగణన చేస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేస్తున్నామని స్పష్టం చేశారు.కులగణన దేశానికే ఒక రోల్ మోడల్‌గా నిలబడుతుందని అన్నారు. దేశమే తెలంగాణ వైపు చూసేలా ఈ కులగణన ఉండబోతుందని చెప్పారు. వరంగల్ నగరంలో ఈరోజు ఇందిరా గాంధీ స్ఫూర్తితో ఇందిరా మహిళ శక్తి పేరుతో మహిళలను అనేక రంగాల్లో తీర్చిదిద్దుతామని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ , బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇద్దరు ఒక్కటేనని విమర్శించారు. లగచర్లలో అమాయక గిరిజనులను ఒక రాజకీయ పార్టీ రెచ్చగొట్టి కలెక్టర్ పైన దాడి చేయించారని ఆరోపించారు. ప్రజల దగ్గర నుంచి బీఆర్ఎస్ హయాంలో బలవంతంగా భూములు లాక్కున్నారని మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు.



# ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారు

మొదటి పేజీ తరువాయి

ఫార్మాసిటీలను రద్దు చేస్తాని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఫోర్త్ సిటీకోసం 30వేల ఎకరాలు అంటున్నారు. ఫోర్త్ సిటీ కోసం రైతుల పొట్ట కొడుతున్నారు. ఫార్మా సిటీ రద్దు అన్నారు.. కొడంగల్‌లో ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారు. లగచర్లలో మా మీద దాడి జరగలేదని కలెక్టరే చెబుతున్నారు. అయినా, రైతులను నానా హింసలకు గురి చేస్తున్నారు. ఎనిమిది నెలలుగా నిరసన తెలుపుతున్న వారిని గుర్తించి పోలీసులు వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. లగచర్ల రైతులు నక్సలైట్లా వాళ్లేమైనా సంఘ విద్రోహ శక్తులా అంటూ ప్రశ్నలు కురిపించారు. నర్మదా, సబర్మతి నదుల్లాగే మూసీ అభివృద్ధి జరగాలి.. అందుకు స్పష్టమైన ప్రణాళిక ఉండాలి. మూసీ ఇరువైపులా ఇళ్లను కూల్చి భూములను రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన సంబరాలపై ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ముచ్చర్లలో గత ప్రభుత్వం 14 వేల ఎకరాలు భూసేకరణ చేశారు. ఆ భూములు పోగొట్టుకున్న రైతులు కూలీలుగా మారారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో ఫార్మా సిటీ రద్దు చేసి.. రైతులకు తిరిగి భూమి ఇస్తామని చెప్పారు. ఫోర్త్ సిటీ పేరుతో 14 వేల ఎకరాలకు తోడుగా మరో 16 వేలు సేకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. రియల్ ఎస్టేట్ పేరుతో రైతుల భూములు లాక్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కొడంగల్ లో రైతులు భూమి ఇవ్వలేమని కాళ్ళు మొక్కినా బెదిరించి సెకరించే ప్రయత్నం చేస్తున్నారు. స్వయంగా కలెక్టర్ నాపై దాడి జరగలేదని చెప్పారు. లగచర్ల చుట్టూ పక్కల గ్రామాలకు మాత్రమే సమస్య కాదు.. ప్రతీ రైతు రేపటి రోజున మాకు సమస్య వస్తుందని భయపడుతున్నారు. రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. రైతులు నక్సలైట్లు కాదు.. వేరే వాళ్ళ భూములు అడగడం లేదు.. రేవంత్ రెడ్డిది మా కొడంగల్ కాకపోయినా గెలిపిస్తే మమల్ని హింసిస్తున్నారని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశాం.. కానీ రేవంత్ లా ప్రజలను ఇంతగా ఎవరు హింసించలేదు. మూసీ పక్కన ఉన్న భూములను లాక్కొని.. కార్పొరేట్ కంపెనీలకు ఇచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారు. ఒక వైపు హైడ్రా కూల్చివేతలు.. మరోవైపు లగచర్ల లాంటి ఘటనలు జరుగుతుండగా ఇంకోవైపు ప్రభుత్వం సంబరాలు చేసుకుంటున్నారని ఈటెల విమర్శలు చేశారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇచ్చిన హామీలు నెరుపుతున్నాయా అనేది ముఖ్యమంత్రే చెప్పాలి. ప్రధాని మోదీని విమర్శించే స్థాయి సీఎంకు ఉందా రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి. మీ మేనిఫెస్టో ఏమయ్యింది. మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హమీలు ఏమయ్యాయి. ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ ఇస్తామన్నారు.. ఇచ్చారా... రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక అత్యధికంగా ఆత్మహత్య లు చేసుకుంటున్నది ఆటో డ్రైవర్లు. బెల్టు షాపులు రద్దు చేస్తామన్నారు ఏమైందన్నారు. రాష్ట్రంలో లిక్కర్ ఏరులై పారుతోంది. రాష్ట్ర ప్రజలకు ఏమిచ్చారని సంబరాలు చేసుకుంటున్నారని ఈటల రాజేందర్ ప్రశ్నించారు. రేవంత్ ! నీ స్థాయి ఎంత మహారాష్ట్ర వెళ్లి ప్రధానిపై ఇష్టారాజ్యంగా మాట్లాడు తున్నావు. ప్రజాక్షేత్రంలో ఒకలా . ! ఢిల్లీ వెళ్లి మోడీని కలిసినప్పుడు మరోలా వ్యవహరిస్తున్నావు. ఏ వర్గాన్ని వదలకుండా అన్ని వర్గాల ప్రజలను రేవంత్ మోసం చేశాడని మండిపడ్డారు. నెలనెలా నాలుగు వేల రూపాయలు ఇస్తానని చెప్పిన నిరుద్యోగ భృతి ఏమైంది ? ఆర్టీసీ కార్మికులకు ఇస్తామని చెప్పిన రెండు పెండింగ్ పీఆర్సీలు ఎందుకు ఇవ్వడం లేదు. కడుపు నొప్పి లేస్తే టాబ్లెట్ దొరకదు.. కానీ కిరాణా కొట్టులో మాత్రం లిక్కర్ దొరుకుతుంది. హామీలు నెరవేర్చకుండా.. ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ మంత్రులే అంటున్నారు. రేవంత్ రెడ్డి భూమి మీదకు వచ్చి మాట్లాడాలి. చట్టాన్ని మరిచిపోయి బాసుల మాట వింటున్న అధికారులు భవిష్యత్తు పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. భూములు లాక్కోవడానికి నీ అయ్య జాగీరు కాదని హెచ్చరించారు.. రేవంత్ అధికారంలోకి వచ్చాక ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా పోయింది. గతంలో సర్పంచ్ లు, ఎంపీటీసీలుగా పనిచేసిన వారు బిల్లుల కోసం పోతే పది శాతం కమిషన్ తీసుకుంటున్నారని దుయ్యబట్టారు.

# మహిళలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు

మొదటి పేజీ తరువాయి

సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశం వారికి కల్పిస్తున్నాం అని భట్టి తెలిపారు. మహిళలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుడ్ న్యూస్ చెప్పారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలోని మహిళలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తామని ప్రకటించారు. మహిళలను లక్ష్యాధికారులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసే అవకాశం మహిళలకు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా మంగళవారం వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ తొలి సభ నిర్వహించారు. ఈ సభకు హాజరై డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని దుయ్యబట్టిన భట్టి.. రాష్ట్రంలో మేం అధికారంలోకి రాగానే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, 25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలతో మహిళా సాధికారతకు కృషి చేశామని గుర్తు చేశారు. మహిళల కోసం మా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని..రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళల సంక్షేమం కోసం ఎన్ని వేల కోట్లు అయినా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. ఈ విషయం చెప్పేందుకే ఇక్కడ సభ పెట్టామని తెలిపారు. వరంగల్ పట్టణాభివృద్ధి కోసం దాదాపు రూ.6 వేల కోట్ల నిధులు మంజూరు చేశామని.. వరంగల్?ను మహా నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్నీ వాగ్దానాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని.. అస్తవ్యస్తంగా మారిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతున్నామన్నారు. ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ప్రభుత్వం నేరవేరస్తోందని అన్నారు. వరంగల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. డిజిటల్ విధానంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించారు. కాళోజీ జీవిత విశేషాలను తెలిపేలా కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫొటో ప్రదర్శనను సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు తిలకించారు. కళాక్షేత్రం ముందు ఏర్పాటు చేసిన కాళోజీ విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు.

# లగచర్ల నిందితుడు సురేశ్ లొంగుబాబు

## కోర్టులో హాజరు పర్చిన పోలీసులు


**కొడంగల్,నవంబర్19తెలుగు వెలుగు:**

లగచర్లలో అధికారులపై దాడి కేసులో కీలక నిందితుడు బోగమోని సురేశ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగిపోయాడు. దీంతో సురేశ్‌ను కొడంగల్ కోర్టులో పోలీసులు హాజరు పర్చారు. కలెక్టర్‌పై దాడి కేసులో సురేశ్‌ను ఏ2గా పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఘటన జరిగిన నాటి నుంచి పరారీలో ఉన్న నిందితుడు మంగళవారం ఉదయం పోలీసుల ఎదుట ప్రత్యక్షమయ్యాడు. కలెక్టర్ బృందాన్ని ప్రజాభిప్రాయ సేకరణ వేదిక వద్ద నుంచి ఊరిలోకి తీసుకెళ్లడంలో సురేశ్ కీలకంగా వ్యవహరించాడు. అక్కడికి వెళ్లిన వెంటనే ఆందోళనకారులు నినాదాలు చేస్తూ ముందుకు దూసుకు రావడంతో గందరగోళం నెలకొంది. ఆ సమయంలో సురేశ్ సైతం నినాదాలు చేసినట్లు వీడియోల్లో కనిపించడంతో ఆయనే పక్కా పథకంతో అధికారుల్ని అక్కడికి రప్పించి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. అప్పటికే వారిని రెచ్చగొట్టి దాడికి సిద్ధం చేసి ఉంటాడని.. కలెక్టర్ వాహనం దిగిన క్షణాల వ్యవధిలోనే ఆందోళనకారులు ఆయనపైకి దూసుకురావడంతోపాటు వెంకట్‌రెడ్డిని వెంటాడి కొట్టేందుకు అదే కారణమై ఉంటుందని నమ్ముతున్నారు. సురేశ్‌ను పోలీస్ కస్టడీకి తీసుకొని విచారించే అవకాశముంది. అయితే ఘటన జరిగిన నాటినుంచి సురేశ్ అదృశ్యమయ్యాడు. పోలీసుల వేట ముమ్మరం కావడంతో పోలీసులు ఎదుట లొంగిపోయాడు.

# భారత్‌లో పర్యటించనున్న పుతిన్

## భారత్‌లో పర్యటించాల్సిందిగా మోడీ ఆహ్వానం

**న్యూఢిల్లీ,నవంబర్19తెలుగు వెలుగు:**



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో భారత్ సందర్శిస్తారని క్రెమ్లిన్ ఈ రోజు తెలిపింది. మాస్కో-న్యూఢిల్లీలు షెడ్యూల్ ఖరారు చేసేందుకు పనిచేస్తున్నట్లు వెల్లడించింది. పుతిన్ తన పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీని కలవనున్నారు. అక్టోబర్ చివరలో బ్రిక్స్ సదస్సులో ఇరువురు నేతలు కలిశారు. ఈ పర్యటన సందర్భంగా పుతిన్‌ని భారత్‌లో పర్యటించాల్సిందిగా ప్రధాని మోడీ ఆహ్వానం పంపారు. రష్యా-ఉక్రెయిన్ సమస్యని ప్రస్తావిస్తూ.. శాంతియుత పరిష్కారాన్ని భారత్ విశ్వసిస్తుందని మోడీ పుతిన్‌కి తెలియజేశారు. "రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో తాము అన్ని వర్గాలతో టచ్‌లో ఉన్నాము. అన్ని వివాదాలను చర్చలతో పరిష్కరించుకోవాలనేది మా వైఖరి. వివాదానికి శాంతియుత పరిష్కారాలను మేము విశ్వసిస్తున్నాము. శాంతిని నెలకొల్పడానికి భారత్ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుంది" అని ప్రధాని మోడీ అన్నారు.ఈ ఏడాది ప్రధానిగా మూడోసారి నరేంద్రమోడీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రష్యా, ఉక్రెయిన్‌లో సందర్శించారు. ప్రధాని మోడీ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ శాంతి ప్రణాళికను మాస్కోకి పంపారు. అక్కడ పుతిన్‌తో దోవల్ సమావేశమయ్యారు. పుతిన్ భారత పర్యటనలో ఉక్రెయిన్ యుద్ధంలో శాంతి ప్రణాళిక ప్రముఖంగా ఉండే అవకాశం కనిపిస్తోంది.

# చైనా విదేశాంగ మంత్రితో జైశంకర్ భేటీ..

మొదటి పేజీ తరువాయి

బలగాల ఉప సంహరణ విషయంలో ఇరు దేశాలు కొంత పురోగతి సాధించాయని చెప్పుకొచ్చారు. ఇది స్వాగతించదగ్గ విషయం అని పేర్కొన్నారు. ఇది ఇతర అవకాశాలకు ద్వారాలు తెరుస్తుందని చెప్పుకొచ్చారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతో పాటు తదుపరి కార్యాచరణపై చర్చలు జరిపినట్లు భారత విదేశాంగ మంత్రి జైశంకర్ చెప్పుకొచ్చారు. అలాగే, అంతర్జాతీయ రాజకీయాల్లో ఇరు దేశాల ప్రాముఖ్యతను ఈ భేటీలో తమకు గుర్తు చేసిందని వెల్లడించారు. ఇక, 2020 జూన్ 15వ తేదీన తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్- చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణ ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ ఘర్షణలో తెలంగాణకు చెందిన కర్నల్ సంతోష్ బాబు సహా 20 మంది భారత సైనికులు మరణించారు. చైనా సైనికులు కూడా భారీగా చనిపోయారు. కానీ ఆ సంఖ్యను తెలపలేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత కొనసాగింది. వాటిని నివారించేందుకు భారత్-చైనా మధ్య అనేక దఫాల చర్యలు జరిగాయి. నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాజాగా ముగింపు పలుకుతూ ఇటీవల ఇరు దేశాలు కీలక గస్తీ ఒప్పందం చేసుకున్నాయి. కాగా ఈ నేపథ్యంలోనే అక్కడ ఓ ఆసక్తికరమైన ఘటన జరిగింది. ఈ సమ్మిట్ తర్వాత సంప్రదాయంగా ప్రపంచ దేశాధినేతలు దిగే ఫోటోలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీలు కనిపించకపోవడం చర్చనీయాంశమైంది. అయితే, ఫొటో దిగే సమయంలో బైడెన్, ట్రూడోలు ద్వైపాక్షిక అంశాలపై చర్చ జరుపుతున్నట్లు సమాచారం. అయితే, సరైన ఏర్పాట్లు చేయకపోవడం వల్ల నాయకులంతా రాక ముందే పలువురు దేశాధినేతలు ఫోటో దిగేశారని అమెరికాకు చెందిన ఓ అధికారి చెప్పుకొచ్చారు. చివరకు జో బైడెన్, జస్టిన్ ట్రూడో, జార్జియా మెలోనీలు ప్రత్యేకంగా ఫోటో దిగారు. ఇక, యూఎస్ అధ్యక్షుడిగా జో బైడెన్‌కు చివరి జీ20 సమ్మిట్ అయినందున ఆయన ఫొటోలో కనిపించకపోవడం ప్రస్తుతం చర్చ కొనసాగుతుంది. మరోవైపు ఈ శిఖరాగ్ర సమావేశానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సైతం గైర్హాజరు అయ్యారు.

# విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో అర్థం కావటం లేదు

## ఎన్నికల హామీలు అమలు చేయాలి

## పేదల ఇళ్లు కూల్చినందుకా విజయోత్సవాలు?

## ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్

**కరీంనగర్, నవంబర్ 19 తెలుగు వెలుగు:**

విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో కాంగ్రెస్ నేతలు చెప్పాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చారని విజయోత్సవాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. రైతు భరోసా ఎగ్గొట్టినందుకు విజయోత్సవామా అని నిలదీశారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా అని మండిపడ్డారు. లగచర్లలో రైతులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టినందుకు విజయోత్సవ సభలా అని విమర్శించారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించడం లేదా అని మండిపడ్డారు. విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. దళితులు, గిరిజనులపై దాడులు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఉచిత బస్సు పథకం తుస్సుమన్నదని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల అరెస్టులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాపాలన కాదని, ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన అని దుయ్యబట్టారు. ఉద్యమాల గడ్డ వరంగల్ నుంచి ముఖ్యమంత్రి పతనం ప్రారంభమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు నెరవేర్చకుండా విజయోత్సవ సభలు నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. రైతులను మోసం చేసినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఒక్క ఇల్లు ఇవ్వకుండా ఉన్న ఇండ్లు కూలగొట్టినందుకు సంబురాలా అని నిలదీశారు. హామీలు అమలు చేస్తామని మాట తప్పిన సీఎం ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.



Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690